
ఆంధ్రజ్యోతి
***
ANDHRAJYOTHY
నల్లగొండ
5
ఆదివారం 11 ఫిబ్రవరి 2024



హెల్ప్‌లైన్ నంబర్లు

దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ టోల్‌ఫ్రీ నెంబర్ 18005728980

నల్లగొండ : 18004251442

యాదాద్రి : 1800 425 7106

సూర్యాపేట : 1800 425 1972

చికెన్ ధరలు

గుడ్లు డజన్ ధర: 65

జిల్లా	లైవ్	డ్రెస్	స్కిన్‌లెస్
యాదాద్రి	రూ.144	209	238
సూర్యాపేట	రూ.130	200	230
నల్లగొండ	రూ.144	209	238

ఉష్ణోగ్రత గరిష్ఠం 30.0 ; కనిష్ఠం 21.0

ఆరు గ్యారెంటీలకే పెద్దపీట



ఉపముఖ్యమంత్రి, ఆర్థికశాఖ మంత్రి మల్లు భట్టివిక్రమార్క శనివారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్‌లో విద్య, వైద్య రంగాలకే ప్రాధాన్యం దక్కింది. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీమేరకు ఆరు గ్యారెంటీలకు ఈ బడ్జెట్‌లో భారీగా నిధులు కేటాయించారు. రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం రూ.2లక్షల పరిమితితో రుణమాఫీ చేస్తామని వెల్లడించారు. చేనేత కార్మికులకు ఊరట కలిగించేలా వారి వస్త్రాలను ప్రభుత్వం కొనుగోలుచేసేందుకు నూతన పాలసీని రూపొందించనున్నట్లు ప్రకటించారు. మొత్తంగా ఓటాన్ అకౌంట్ బడ్జెట్ అయినా, ప్రధాన రంగాలను దృష్టిలో ఉంచుకొని కేటాయింపులు జరిగాయని పలువురు విశ్లేషిస్తున్నారు.

- (ఆంధ్రజ్యోతి ప్రతినిధి,నల్లగొండ)

విద్యారంగం బలోపేతానికి ప్రత్యేక నిధులు



ప్రతీ మండలంలో అంతర్జాతీయ ప్రమాణాలతో తెలంగాణ పబ్లిక్‌స్కూల్స్ ఏర్పాటు చేస్తామని భట్టి ప్రకటించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ గురుకులాలు, హాస్టళ్లకు నూతన సొంత భవనాల నిర్మాణానికి ఈ బడ్జెట్‌లో భారీగా నిధులిచ్చారు. ప్రతీపాఠశాలలో డిజిటల్ క్లాస్‌రూమ్‌లు ఏర్పాటు చేయనున్నారు. అదేవిధంగా ఐటీఐ కళాశాలల్లో ఉపాధి కల్పన కోర్సులు ప్రవేశపెట్టనున్నారు. అందుకు పైలట్ ప్రాజెక్టుగా రాష్ట్రంలో 65 ఐటీఐలను అంతర్జాతీయ సంస్థలతో కలిసి ఆధునిక కోర్సుల నిర్వహణకు ఎంపికచేయనున్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడం ద్వారా విద్యార్థులకు ఉపాధి దక్కుతుందని మంత్రి వెల్లడించారు.

- విద్యారంగంలో సంస్కరణల దిశగా బడ్జెట్ కేటాయింపులు
- గురుకులాలు, హాస్టళ్లకు సొంతభవనాలకు నిధులు
- ఉద్యోగ కల్పన కేంద్రాలుగా ఐటీఐల మార్పు
- రైతాంగానికి వరాల జల్లు
- అధికార, ప్రతిపక్షాల భిన్న స్పందనలు

గ్యారెంటీల అమలుకే ప్రాధాన్యం


కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీల అమలుకే ఈ బడ్జెట్‌లో రూ.53,196కోట్ల నిధులు కేటాయించడం గమనార్హం. 200 యూనిట్ల విద్యుత్ వినియోగదారులకు గృహజ్యోతి పథకం కింద ఉచిత విద్యుత్ అందించనున్నారు. రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ కొనసాగుతుందని ఆర్థికశాఖ మంత్రి స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని తిరిగి అమలులోకి తీసుకురానున్నారు. అన్ని ఆస్పత్రుల్లో వైద్యులు, సిబ్బందిని నియమించడం ద్వారా మారుమూల ప్రాంతాల్లో సైతం ఆధునిక వైద్యం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోనున్నారు. గ్రామీణ పేదలకు సైతం నాణ్యమైన వైద్యం అందుబాటులోకి తేవడమే లక్ష్యమని, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని రూ.10లక్షల పరిమితికి పెంచామని అసెంబ్లీలో ఆర్థికశాఖ మంత్రి భట్టి ప్రకటించారు.

రైతులను ఆకర్షించే పథకాలు



రైతులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రూ.2లక్షల రుణమాఫీని త్వరలో అమలుచేస్తామని భట్టి ప్రకటించారు. అదేవిధంగా రైతుబంధు పథకాన్ని సమీక్షించున్నారు. పెట్టుబడిదారులు, రియల్ వ్యాపారులు కొనుగోలు చేసిన భూములకు రైతుబంధు ఇచ్చేది లేదని తేల్చారు. అర్హులైన రైతులందరికీ ఎకరాకు ఏడాదికి రూ.15వేల పెట్టుబడిసాయాన్ని రైతుభరోసా కింద అందించనున్నారు. కౌలురైతులకు సైతం రైతుభరోసా, రైతుబీమా వర్తింపజేయనున్నారు. ధరణి పోర్టల్‌లో అవకతవకలపై నియమించిన నిపుణుల కమిటీ నివేదిక వచ్చాక రెవెన్యూశాఖను ప్రక్షాళనచేస్తామని అసెంబ్లీ సాక్షిగా ఆర్థిక మంత్రి పేర్కొనడంతో ధరణి పోర్టల్ రూపురేఖలు మారనున్న విషయం స్పష్టమవుతోంది. ప్రధాని ఫసల్‌బీమా యోజనతో కలిపి రైతులకు పంటల బీమా పథకాన్ని అమలు చేయనున్నారు.

మూసీ ప్రక్షాళన ప్రాజెక్టుకు రూ. 1,000కోట్లు



హైదరాబాద్, ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అత్యధిక భాగం ప్రవహించే మూసీ నది ప్రక్షాళనకు థేమ్సనది తరహాలో రివర్‌ఫ్రంట్ బోర్డు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని ఆర్థికశాఖ మంత్రి భట్టి తెలిపారు. అందుకోసం ప్రాథమికంగా రూ.1,000కోట్లు కేటాయించామని ప్రకటించారు.

పంచాయతీల స్వయం పాలనకు గ్రీన్‌సిగ్నల్



గ్రామపంచాయతీల బలోపేతానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆర్థిక మంత్రి ప్రకటించారు. పంచాయతీలు స్వయం సమృద్ధి కేంద్రాలుగా ఎదిగేందుకు అవసరమైన అన్నిరకాల సహాయ, సహకారాల్ని అందిస్తామని తెలిపారు. గ్రామస్వరాజ్యం నినాదానికి తాము కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు.

ఇది ప్రజా బడ్జెట్



రాష్ట్ర ప్రభుత్వం ప్రజాబడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. అన్నివర్గాల ప్రజల సంక్షేమం కోసం బడ్జెట్‌లో కేటాయింపులు భారీగా జరిగాయి. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల సంక్షేమానికి ప్రాధాన్యం దక్కింది. ప్రజలతో ఎంపికైన ప్రజాప్రభుత్వంలో గతానికి భిన్నంగా పెద్ద మొత్తంలో కేటాయింపులు చేయడం హర్షనీయం. ప్రజలు కోరుకున్నవిధంగా బడ్జెట్ ఉంది.

- కె.శంకర్‌నాయక్, డీసీసీ నల్లగొండ అధ్యక్షుడు

పేదలను విస్మరించిన బడ్జెట్



ఎంతో గొప్పలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ బడ్జెట్ కేటాయింపుల్లో ప్రజలను మోసం చేసింది. పేద వర్గాలకు, బడుగు, బలహీనవర్గాలకు ప్రాధాన్యం ఇచ్చే ఎలాంటి పథకాలు, కేటాయింపులు లేకపోవడం శోచనీయం. రైతాంగాన్ని మోసం చేసే ప్రకటనలే తప్ప రుణమాఫీ, రైతుబంధుపై ఎలాంటి స్పష్టమైన కేటాయింపులు చేయలేదు. మొత్తానికి పేరుగొప్ప ఊరుదిబ్బలా బడ్జెట్ కేటాయింపులు ఉన్నాయి.

- రవీంద్రకుమార్, బీఆర్ఎస్ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు

బడ్జెట్ అంకెల గారడీ



రాష్ట్ర బడ్జెట్ కేవలం అంకెల గారడీ మాత్రమే. రుణమాఫీపై ఏమాత్రం స్పష్టత ఇవ్వలేదు. రుణమాఫీకి నిధులు కేటాయించలేదు. వ్యవసాయరంగం నిధుల్లో కోత పెట్టారు. ఏ ఒక్క వర్గానికి కూడా న్యాయం చేసేలా బడ్జెట్‌ను రూపొందించలేదు. ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారు. ప్రజలను వంచించే విధంగా బడ్జెట్ ఉంది.

- నాగం వర్షిత్‌రెడ్డి, బీజేపీ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు

ప్రజా సంక్షేమానికి ఖర్చు చేయాలి



రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో కేటాయింపులను ప్రజా సంక్షేమానికి ఖర్చు చేయాలి. గత ప్రభుత్వం మాదిరిగానే వెనుకబడిన ప్రాంతాలను ఈ ప్రభుత్వం విస్మరించినట్టు కన్పిస్తోంది. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలపై ఉన్న చిత్తశుద్ధి మిగిలిన సమస్యలపై లేదు. రుణమాఫీ, రైతుబంధు, రైతుభరోసా ఎప్పటి వరకు అమలు చేస్తారో చెప్పలేదు.

- ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, సీపీఎం నల్లగొండ జిల్లా కార్యదర్శి

ప్రజా సంక్షేమం కోసం పనిచేయాలి



పభుత్వం ప్రజా సంక్షేమం కోసం కృషి చేయాల్సిన అవసరం ఉంది. బడ్జెట్‌లో కేటాయింపులకు అనుగుణంగా ఖర్చు చేయాలి. వ్యవసాయరంగం కోసం పెట్టుబడులు మరింత పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉంది. వ్యవసాయరంగంపై ప్రభుత్వం దృష్టి సారించాలి. ఆరు గ్యారెంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలి.

- కసిరెడ్డి శేఖర్‌రెడ్డి, టీడీపీ నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు

రాష్ట్ర బడ్జెట్ ఆశాజనకం



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, ఆశాజనకంగా ఉంది. ప్రభుత్వం ఇచ్చిన హామీలపై బడ్జెట్‌లో నిదులు కేటాయించారు. సాగునీటి ప్రాజెక్టులకు రూ.28వేల కోట్లు కేటాయించడం హర్షనీయం. జిల్లాలోని ఎస్ఎల్‌బీసీ, డిండి ఎత్తిపోతల పథకాల్లో భాగంగా చర్లగూడెం రిజర్వాయర్, బ్రాహ్మణవెల్లంల ఉదయసముద్రం సత్వరమే పూర్తిచేస్తే జిల్లా సస్యశ్యామలమవుతుంది.

- నెల్లికంటి సత్యం, సీపీఐ నల్లగొండ జిల్లా కార్యదర్శి

ఆత్మహత్యలపై స్పందనేదీ? : ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్



భవ్యశ్రీ, వైష్ణవి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ప్రవీణ్‌కుమార్

•7లో..

వ్యర్థాలతో ఎరువుల తయారీపై దృష్టి సారించాలి

కలెక్టర్ దాసరి హరిచందన



గంగాదేవిగూడెంలోని ఫార్మర్స్ కంపెనీలో నిమ్మ జ్యూస్ తయారీ విధానాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

కట్టంగూరు, ఫిబ్రవరి 10: కూరగాయలు, పండ్లు, వ్యర్థాలతో ఎరువుల తయారీపై దృష్టి సారించాలని కలెక్టర్ దాసరి హరిచందన అన్నారు. మండలంలోని అయిటిపాముల గ్రామపంచాయతీ పరిధిలోని గంగాదేవిగూడెంలో ఉన్న రైతు ఉత్పత్తిదారుల (కంపెనీ) సంఘాన్ని శనివారం ఆమె పరిశీలించారు. ఇక్కడ నిర్వహిస్తున్న నిమ్మకాయ, కూరగాయల మార్కెటింగ్ విధానం, ఇన్‌పుట్ షాపులో విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు తయారు చేస్తున్న విధానం, భవిష్యత్‌లో చేయబోయే నిమ్మకాయ పచ్చడి, నిమ్మకాయ జ్యూస్ తయారీ గురించి తెలుసుకున్నారు. ఇక్కడి కంపెనీలు తయారు చేస్తున్న విధానం చాలా బాగుందన్నారు. ఈ కంపెనీకి మా పరిధిలో సహాయ సహకారాలను అందిస్తామన్నారు. ఈ ఎఫ్‌పీవో అన్ని ఎఫ్‌పీవోలకు మోడల్‌గా నిలవాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్‌కుమార్, జిల్లా ఉద్యాన పట్టుపరిశ్రమ అధికారి సంగీత లక్ష్మి, డీఆర్‌డీఏపీడీ కాళిందిని, జిల్లా నాబార్డు డీఎం వినయ్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే నంద్యాల నర్సింహారెడ్డి, వివిధ శాఖల అధికారులు రావుల విద్యాసాగర్, శ్రీనివాస్, గిరిప్రసాద్, జానీమియా, ఎఫ్‌పీవో చైర్మన్ చెవుగోని సైదమ్మ, ఐఆర్‌డీఎస్ చైర్మన్ రమేష్, ఎఫ్‌పీవో డైరెక్టర్లు పాల్వాయి లింగారెడ్డి, అనంతరెడ్డి, శేఖర్, ధర్మారెడ్డి పాల్గొన్నారు.

విధ్వంస పాలనను సరిచేశాం

మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి

నల్లగొండ, ఫిబ్రవరి 10: 60 ఏళ్ల కాంగ్రెస్ విధ్వంస పాలనను సరిచేస్తూ కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్నిరంగాల్లో ముందుకు సాగిందని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. శనివారం జిల్లాకేంద్రంలోని మాజీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన నల్లగొండ నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణకోసం కొట్లాడింది నిధులు, నీళ్లు, నియామకాల కోసం అని, కృష్ణా నీటిలో తెలంగాణ వాటా తేల్చకుండా ప్రాజెక్టును కేఆర్ఎంబీకి అప్పజెప్పడం అంటే ప్రాజెక్టులపై హక్కులను కోల్పోవడమే అన్నారు. మంచినీటిని కూడా సొంతంగా వాడుకునే హక్కు ఉండదని, అధికారం కేంద్ర ప్రభుత్వం చేతిలోకి పోతుందన్నారు. అనుభవం లేని ముఖ్యమంత్రి, మంత్రులు అడ్డగోలుగా మాట్లాడుతున్నారన్నారు. మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 13న జరిగే సభకు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. సమావేశంలో చెరుకు సుధాకర్, పల్లె రవి, రవీందర్‌సింగ్, శరణ్యరెడ్డి, కరీంపాషా, చిట్ల వెంకటేశం, తండు సైదులు, నారబోయిన భిక్షం, వంగాల సహదేవారెడ్డి, దోటి శ్రీనివాస్, బకరం వెంకన్న పాల్గొన్నారు.

యాదగిరిక్షేత్రంలో దిద్దుబాటు చర్యలు



డార్మెటరీ హాల్ కోసం దర్శన క్యూకాంప్లెక్స్ మెట్లదారిని తెరిచిన అధికారులు

యాదగిరిగుట్ట, ఫిబ్రవరి 10: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి పుణ్యక్షేత్రంలో దిద్దుబాటు చర్యలను అధికారులు ఆరంభించారు. ఆలయ ఉద్ఘాటన జరిగి దాదాపు రెండేళ్లు పూర్తి కావస్తున్నా క్షేత్రంలో భక్తుల మౌలిక సదుపాయాల కల్పనపై అధికారులు ఏ మాత్రం దృష్టి సారించలేదని, దీంతో ఇష్టదైవాల దర్శనాలకు వచ్చిన యాత్రాజనులు ఇబ్బందులు పడుతున్నారనే విమర్శలు వెల్లువెత్తాయి. ఈ క్రమంలో రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ ఆదేశాల మేరకు గత ఏడాది డిసెంబరు నెలలో యాదగిరిక్షేత్రాన్ని దేవాదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, కమిషనర్ అనిల్‌కుమార్ సందర్శించి సమస్యలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని దేవస్థాన అధికారులను ఆదేశించారు. ఇటీవల స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య వివిధ శాఖల అధికారులతో కలిసి యాదగిరికొండపై పలు ప్రాంతాల్లో కలియదిరిగి పరిశీలించి పోలీసు, రెవెన్యూ, ఆర్అండ్‌బీ, దేవాదాయశాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. భక్తులు, స్థానికల నుంచి విమర్శలు, ప్రజాప్రతినిధుల ఆదేశాల మేరకు భక్తుల సౌకర్యాల కల్పనకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ప్రస్తుతం కొండపైన దర్శన క్యూకాంప్లెక్స్‌లో వసతుల కల్పన,మొక్కు టెంకాయ సమర్పణకు శాశ్విత స్థలాలు, మెట్ల దారిలో వచ్చే భక్తుల కోసం మార్గ మధ్యలో షెడ్ల నిర్మాణం, అవసరమైన ప్రదేశాల్లో తాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యాలు, ఏటీ ఎం ఏర్పాటు, బస చేసేందుకు దర్శన క్యూకాంప్లెక్స్ ను డార్మెటరీ హాల్‌గా తీర్చిదిద్దేందుకు సన్నాహాలు ఆరంభించారు.

తీరనున్న భక్తుల కష్టాలు

యాదగిరికొండను దర్శించే భక్తులకు సౌకర్యాల కల్పనకు ప్రభుత్వం పూనుకుంది. ఆర్టీసీ బస్సులతో పాటు ఆటోలు సైతం కొండపైకి నడపనుండడంతో రవాణా సమస్యలు తీరినట్టేనని భక్తులు భావిస్తున్నారు. అదేవిధంగా దర్శన క్యూకాంప్లెక్స్‌లో సమస్యలకు పరిష్కారానికి అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. దీంతో నాలుగు అంతస్థుల్లోని దర్శన క్యూలైన్లలో వెళ్లేందుకు ఇబ్బందులు తగ్గనున్నాయి. కొండకు చేరుకున్న భక్తులకు అవగాహన కల్పించేందుకు సూచిబోర్డులు త్వరలోనే ఏర్పాటు చేయనున్నారు. కొండపైన విష్ణుపుష్కరిణిని నీటితో నింపనుండడంతో పురాతన సంప్రదాయాలకు పూర్వ వైభవం రానుంది. కొండపైన అవసరమైన ప్రాంతాల్లో తాగునీరు, మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టనున్నారు. సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సౌజన్యంతో కొండపైన బస్‌బే వద్ద ఏటీఎం సేవలు త్వరలో ఆరంభంకానున్నాయి.

మొక్కుటెంకాయ సమర్పణకు శాశ్వత స్థలం

యాదగిరికొండకు వచ్చే భక్తులు మొక్కు టెంకాయను సమర్పించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రధానాలయ తూర్పు రాజగోపురం ముందున్న బంగారు లోహపు క్యూలైన్లలోనే భక్తులు టెంకాయ మొక్కు చెల్లించుకునేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. దీంతో గత కొంత కాలంగా నెలకొన్న మొక్కుటెంకాయ సమర్పణ సమస్య తీరనుంది. కాగా వీఐపీ టికెట్ దర్శన భక్తుల కోసం మరో ప్రాంతంలో టెంకాయ సమర్పణకు ఏర్పాట్లు చేస్తున్నారు.

యాదగిరిక్షేత్రానికి పూర్వ వైభవం



యాదగిరిక్షేతానికి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకున్నాం. మంత్రులు కొండా సురేఖ, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చొరవతో కొండపైకి ఆటోలు అనుమతించాం. మొక్కుటెంకాయలు సమర్పించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. తాగునీరు, మరుగుదొడ్లు తదితర సౌకర్యాలను కల్పిస్తున్నాం. ఏటీఎం, భక్తుల బసకు డార్మెటరీ హాల్ సిద్ధమవుతున్నాయి. భక్తులు సులువుగా ప్రసాదాలు కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకోనున్నాం. సూచి బోర్డులు ఏర్పాటు చేసేందుకు అధికారులను ఆదేశించాం. దీంతో మిగతా పనులన్నింటినీ త్వరలో పూర్తిచేసి భక్తులకు సకల సౌకర్యాలు కల్పిస్తాం.

- బీర్ల ఐలయ్య, ప్రభుత్వ విప్

భక్తుల కోసం డార్మెటరీ హాల్

భక్తులు బస చేసేందుకు డార్మెటరీ హాల్‌ను నాలుగు అంతస్థుల్లోని దర్శన క్యూకాంప్లెక్స్‌లో సిద్ధం చేస్తున్నారు. క్యూకాంప్లెక్స్ పైభాగంలో మూసివేసిన మెట్ల దారిని తిరిగి తెరిచారు. మెట్ల మార్గం పునరుద్ధరణతో పాటు బస చేసే భక్తుల కోసం లాకర్స్, టాయిలెట్స్ సౌకర్యాలను కల్పించనున్నారు. దీంతో కొండపైన నిద్ర మొక్కు తీర్చుకునే భక్తుల కోరిక నెరవేరనుంది.

నేటి నుంచి కొండపైకి ఆటోలు



యాదగిరికొండపైకి ఆదివారం నుంచి ఆటోలను అనుమతించనున్నారు. సుమారు మూడేళ్లుగా కొండపైకి ఆటోలు నిలిచాయి. మొదటి ఘాట్ రోడ్‌లో షిఫ్టుల వారీగా కొండపైకి ఆటోలు నడవనున్నాయి. ఒక్కో షిఫ్టులో 50 ఆటోలు, 25 కొండపైన, 25 కొండకింద ఉండాలని, ఆటో కార్మికులు నియమ నిబంధనలు పాటించాలని, ఉల్లంఘించిన వారిపై చర్యలు ఉంటాయని, నిరంతరం నిఘా నీడలో ఆటోలు నడవనున్నాయని అధికారులు తెలిపారు. ఇదిలా ఉండగా మొదటి ఘాట్‌రోడ్‌లో మధ్యలో స్టాపర్స్ ఏర్పాటుతో పాటు విద్యుత్ స్తంభాల మరమ్మతులు పూర్తి చేశారు.

బీజేపీ హయాంలో మహిళలపై పెరుగుతున్న వివక్ష

● **ఎస్ఎఫ్ఐ ఆలిండియా గర్ల్స్ కార్యదర్శి దీప్సితాథార్**



సమావేశంలో మాట్లాడుతున్న ఆలిండియా అధ్యక్షురాలు దీప్సి తాథార్

నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 10: కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలపై వివక్ష రోజురోజుకూ పెరిగిపోతోందని ఎస్ఎఫ్ఐ ఆలిండియా గర్ల్స్ కార్యదర్శి దీప్సితాథార్ అన్నారు. విద్యార్థినులు, మహిళలపై అత్యాచారాలు చేసిన వారిని జైల్లో పెట్టకుండా, బీజేపీ బ్రహ్మరథం పడుతోందని ఆరోపించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం రాష్ట్ర గర్ల్స్ కన్వెన్షన్ సందర్భంగా పట్టణంలో విద్యార్థినులతో ర్యాలీ నిర్వహించి అనంతరం క్లాక్‌టవర్ సెంటర్‌లో బహిరంగ సభ నిర్వహించారు. నరేంద్ర మోదీ భేటీ పడావో, భేటీ బచావో అంటూనే ఆడపిల్లలపై వివక్ష చూపుతున్నారని విమర్శించారు. విద్యార్థినుల్లో ఆత్మస్థైర్యం నింపేందుకు ఈ బహిరంగ సభ ఉపయోగపడుతుందన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో హిందూ, ముస్లిం మతతత్వ ప్రచారాలను విద్యాసంస్థల్లో ప్రేరేపిస్తున్నారన్నారు. జాతీయ నూతన విద్యావిధానంలో పూర్తిగా పేద విద్యార్థులకు విద్య అందని ద్రాక్షలా మారనుందన్నారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఆర్ఎల్ మూర్తి, తాళ్ల నాగరాజు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా యూనివర్సిటీల్లో విద్యార్థినుల హక్కులు, సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న సంఘం ఎస్ఎఫ్ఐ మాత్రమేనన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థపై తక్షణమే దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా పరీక్షల సమయంలో విద్యార్థులు ఇబ్బందులకు గురి కాకుండా ఉండాలంటే పరీక్షల సమయంలో నాణ్యమైన భోజనం పెట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్ ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతోందన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ తెలంగాణ గర్ల్స్ కన్వీనర్లు పూజ, మమత, జిల్లా కన్వీనర్ కావ్య, ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, కార్యదర్శి మల్లం మహేష్, నాయకులు కోట్ల అశోక్‌రెడ్డి, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శు లు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్ వర్మ, శంకర్, స్పందన, అంజలి, బిందు, మాధవి, దేవి, రేణుకా తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయికి 10 ప్రాజెక్టుల ఎంపిక

నల్లగొండ, ఫిబ్రవరి 10: రాష్ట్రస్థాయిలో జరిగే ఇన్‌స్పెయిర్ అవార్డుల ప్రదర్శనకు జిల్లానుంచి 10 ప్రాజెక్టులు ఎంపికైనట్లు డీఈవో భిక్షపతి తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని సెయింట్ ఆల్ఫెన్‌సెస్ పాఠశాలలో జరిగిన హెచ్ఎంల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2022-23 విద్యాసంవత్సరానికి జనవరిలో నిర్వహించిన జిల్లా స్థాయి ఇన్‌స్పెయిర్ అవార్డుల ప్రదర్శనను ఆన్‌లైన్‌లో నిర్వహించామన్నారు. ఈ ప్రదర్శనకు 107 ప్రాజెక్టులు, వీడియోలు, ఫొటోలు అప్‌లోడ్ చేశామన్నారు. ప్రాజెక్టులను ఆన్‌లైన్ ద్వారానే నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ ప్రొఫెసర్లు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించి మూల్యాంకనం చేశారని, దాని ఫలితంగానే 10 ప్రాజెక్టులు జిల్లానుంచి ఎంపికయ్యాయన్నారు. సమావేశంలో జిల్లా సైన్స్ అధికారి వనం లక్ష్మీపతి, జిల్లా ప్రభుత్వ పరీక్షల సెక్రటరీ కొమ్ము శ్రీనివాస్, సెక్టోరియల్ అధికారులు, మండల అధికారులు, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

పదో తరగతి పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని డీఈవో భిక్షపతి అన్నారు. సీ-గ్రేడ్ విద్యార్థులను ఉపాధ్యాయులందరూ దత్తత తీసుకుని వందశాతం ఉత్తీర్ణత సాధించే విధంగా కృషి చేయాలన్నారు.

విశేషంగా ఏకశిల విగ్రహానికి అభిషేకాలు



ఏకశిల విగ్రహానికి అభిషేకాలు నిర్వహిస్తున్న అర్చక స్వాములు

నల్లగొండ కల్చరల్, ఫిబ్రవరి 10: పట్టణంలోని పాత బస్తీ హనుమాన్‌నగర్‌లోని అభయాంజనేయస్వామి దేవాలయంలో ఏకశిల విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవం శనివారం వైభవంగా కొనసాగింది. వేద పండితుల మంత్రోత్సవాల నడుమ 18 అడుగుల అభయాంజనేయస్వామి ఏకశిల విగ్రహానికి 36 జలాలు, ధాన్యాలతో విశేషంగా అభిషేక పూజలు నిర్వహించారు. సాయంత్రం జగనాథశాస్త్రి ఆధ్వర్యంలో సూర్య నమస్కారాలు చేశారు. సాయంత్రం తోగోటి రమేష్‌చారి ఆధ్వర్యంలో 100 మంది కళాకారులతో కోలాట ప్రదర్శన, కూచిపూడి నృత్యం వంటి ప్రదర్శనలు నిర్వహించారు. మునిసిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి దంపతులు, బండారు ప్రసాద్ దంపతులు పూజల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో వేనేపల్లి లక్ష్మణ్‌రావు, బైరగోని రాజయ్య, బండారు ప్రసాద్, వీరెల్లి చంద్రశేఖర్, గుండెబోయిన వెంకటేశ్వర్లుయాదవ్, ఇటికాల కృష్ణయ్య, శ్రీనివాస్‌గౌడ్, అబ్బగోని రమేష్, ఎండ్ల శ్రీనివాస్, అభిమన్యు శ్రీనివాస్ పాల్గొన్నారు.

నేడు కేంద్ర, రాష్ట్ర మంత్రులు రాక

హనుమాన్ ఆలయంలో ఆదివారం ఉదయం 11 గంటలకు విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ, గర్భ గుడిలో అభయాంజనేయ స్వామి ఏకశిల విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవానికి కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి హాజరుకానున్నారు.

A VI ANAND FANTASY
From the Director of టైగర్

ఈనెల 16న బ్రహ్మాండమైన విడుదల



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

SVC సంగీత 70 - ఆర్.సి.పురం	SVC ఈశ్వర్ 70 - అత్తాపూర్
SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్	SVC శివశక్తి 70 ఎంఎం - కాప్రా

రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్	శ్రీ సాయిరాం 70 - మల్కాజ్‌గిరి
వెంకటరమణ పద్మావతి - కాచిగూడ	శ్రీ కృష్ణ 70 ఎ/సి - ఉప్పల్
ముక్త 35 ఎంఎం ఎ/సి - ఆబిడ్స్	నర్తకి 70 ఎ/సి - అల్వాల్
తారకరామ 70 ఎ/సి-కాచిగూడ	విజయలక్ష్మి 70 ఎ/సి - నాచారం
విశ్వనాథ్ ఎ/సి - కూకట్‌పల్లి	సాయిరంగ 70 ఎ/సి - మియాపూర్
భ్రమరాంబ ఎ/సి - కూకట్‌పల్లి	BR హైటెక్ - మాదాపూర్
లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్	సూపర్ 70 ఎ/సి - బాలాపూర్
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్	శ్రీ ప్రేమ 70 ఎ/సి - తుక్కుగూడ
ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్	స్వప్న 70 ఎ/సి - కాటేదాన్
తాళ్ళూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్	శ్రీ రమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట
సంపూర్ణ 70ఎంఎం - వనస్థలిపురం	సంతోష్ 70 - ఇబ్రహీంపట్నం
భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల	గణేష్ 70 ఎ/సి - శంషాబాద్
గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ	ముకుంద్ 70 - మేడ్చల్
శ్రీదేవి 70 ఎ/సి - చిలకలగూడ	

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	జిఎస్ఎమ్ - మియాపూర్	సినీపోలిస్ - మాల్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	సుజనా ఫోరమ్ - కూకట్‌పల్లి	సినీపోలిస్ - నాగారం
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	మంజీరామాల్ - కూకట్‌పల్లి	లక్ష్మీనరసింహ - మియాపూర్
ఫోరమ్ మాల్ - కూకట్‌పల్లి	ఎస్.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
ఆర్.కె. - బంజారాహిల్స్	మంత్రామాల్ - అత్తాపూర్	జీవీకే మాల్ - కూకట్‌పల్లి
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్	సుధా - శాలిబండ	మూవీటైమ్ - అమీర్‌పేట
గలేరియా - పంజాగుట్ట	ఏషియన్ మాల్ - ఉప్పల్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
ఐకాన్ - హైటెక్‌సిటీ	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	ప్రైమ్‌మాల్ - సన్షైన్‌నగర్
సినిమా - ఎర్రమంజిల్	ఏషియన్ శివ్ - ఎన్.కొండాపూర్	టివోలి - సికింద్రాబాద్
సినిమా - ముసారాంబాగ్	పీవీఆర్ ప్రెస్టేజ్ - కొంపల్లి	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ప్రిస్టేజ్‌మాల్ - గచ్చిబౌలి	ఏషియన్ గంగా - ఉప్పల్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
అట్రియమ్ - గచ్చిబౌలి	ఏషియన్ రాధిక - కాప్రా	షా ఘౌస్‌ - చింతల్
ఎస్2 సినిమాస్ - మల్లాపూర్	ఎంట్రాప్ మాల్ - అత్తాపూర్	మూవీమాక్స్ - ఎ.ఎస్.రావునగర్
ఆర్.కె.మాల్ - బంజారాహిల్స్	ఏషియన్ సినీ స్క్వేర్ - ఉప్పల్	జె.పి సినిమాస్ - చందానగర్
ఎం.బి.మాల్ - కాచిగూడ	ఎంట్రాప్ సినీస్క్వేర్ - నార్సింగి	

వరంగల్
రాధిక ఎ/సి - వరంగల్ | ఎషియన్ - వరంగల్ | అమృత 70 - హన్మకొండ | శ్రీదేవి - హన్మకొండ | దేవి - జనగాం | జయశ్రీ - నర్సంపేట్ | ఉదర్శిని - భూపాలపల్లి | జయా డీలక్స్ - పరకాల | MRR అశ్విని - తొర్రూరు | లక్ష్మీ ఎ/సి - మరిపెడ

ఖమ్మం
శ్రీ తిరుమల - ఖమ్మం | పూర్ణ - కొత్తగూడెం | సాయి బాలాజీ - సత్తుపల్లి | సత్యబాబా - మణుగూరు | కళాంజలి - ఇల్లందు | శాంతి ఎ/సి - మధిర | లక్ష్మీశ్రీనివాస - అశ్వరావుపేట

కరీంనగర్
సాయికృష్ణ - కరీంనగర్ | ప్రతిమ - కరీంనగర్ | శ్రీనివాస - కరీంనగర్ | శ్రీనివాస - గోదావరిఖని | బాలాజీ - జగిత్యాల | విమల్ ఎ/సి - సిరిసిల్ల | సంగీత ఎ/సి - పెద్దపల్లి | శ్రీ రామ్ సినిమాస్ - సుల్తానాబాద్ | SR శ్రీనివాస - మంథని | లక్ష్మీ 70 ఎ/సి - మెట్‌పల్లి | లక్ష్మీ 70 ఎ/సి - కోరుట్ల | అన్నపూర్ణ - హుజురాబాద్

మురళీ డీలక్స్ - జమ్మికుంట | శ్రీరాజరాజేశ్వర - వేములవాడ

నిజామాబాద్
విజయ్ - నిజామాబాద్ | గీతా - నిజామాబాద్ | మల్టీప్లెక్స్ - ఆర్మూర్ | సినిమాస్ - బోధన్ | వి.శాంతి - కామారెడ్డి | వెంకటేశ్వర - కోరుట్ల | మహేశ్వరి - బాన్సువాడ

మహబూబ్‌నగర్
వెంకటేశ్వర - మహబూబ్‌నగర్ | రామకృష్ణ - షాద్‌నగర్ | శ్రీరామ్ 70 - వనపర్తి | మల్టీప్లెక్స్ - గద్వాల్ | మనోహర్ 70 - నారాయణపేట్ | శ్రీ సాయిరాం - అచ్చంపేట్ | రవి 70 - నాగర్‌కర్నూల్ | పరమేశ్వరి - కొత్తకోట | అశోక 70 - కల్వకుర్తి | శివసాయి ఎ/సి - జడ్చర్ల | వెంకటేశ్వర - మహబూబ్‌నగర్ | దేవి 70ఎంఎం - జడ్చర్ల

నల్గొండ
నటరాజ్ - నల్గొండ | వెంకటేశ్వర - మిర్యాలగూడ | విలాస్ సినీప్లెక్స్ - మిర్యాలగూడ | సప్న ఎ/సి - సూర్యాపేట | తిరుమల - సూర్యాపేట | GHR కాంప్లెక్స్ - కోదాడ | విద్యానగర్ సినిమాస్ - కోదాడ | సమంధర - భువనగిరి

మల్లేశ్వరి - తిరుమలగిరి | వెంకటేశ్వర - నకిరేకల్ | సాయిబాబా - హుజూర్‌నగర్ | మనోజ్ 70 - దేవరకొండ | అచ్చిరెడ్డి - హాలియా | సుజన 70 - చిట్యాల

ఆదిలాబాద్
మహేశ్వరి - ఆదిలాబాద్ | జెమిని - మంచిర్యాల | తిరుమల - నిర్మల్ | బాలాజీ - బెల్లంపల్లి

మెదక్
సినీమాక్స్ - మెదక్ | వెంకటేశ్వర - సిద్దిపేట | నటరాజ్ - సంగారెడ్డి | జ్యోతి - సదాశివపేట | మోహన్ - జహీరాబాద్ | సంతోష్ ఎ/సి - గజ్వేల్

రంగారెడ్డి
సినీమాక్స్ - వికారాబాద్ | శ్రీభవాని ఎ/సి - పరిగి | వెంకటేశ్వర - చేవెళ్ల

రాయచూర్
పూర్ణిమ - రాయచూర్ | మరళీ - రాయచూర్ | కనకదుర్గ - గంగావతి | కూడలి సంగమేశ్వర - సింధనూర్ | అపర్ణ 70ఎంఎం - మాన్వి | మరియు మీ అభిమాన థియేటర్లలో

BLASTING BLOCKBUSTER **నేడే** చూడండి



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
(టికెట్ ధర : 150/- 110/- 50/-)

అర్జున్ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30	తారకరామ 70ఎంఎం - కాచిగూడ 11.15,2.15,6.00,9.00
ఇంద్రనాగేంద్ర 70 - కర్మన్‌ఘాట్ (టికెట్ ధర : 175/- 110/- 50/-) 2.30,9.30	శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ (టికెట్ ధర : 150/- 110/- 50/-) 11.30,2.30,6.30,9.30
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట (టికెట్ ధర : 150/- 110/- 50/-) 11.15,2.30,6.15,9.45	

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 8.00,9.00,11.00,12.00, 2.00,5.00,5.20,8.00,11.00	జిఎస్ఎమ్ మాల్ - మియాపూర్ 9.30,12.00,12.50,4.10, 6.40,7.30,10.00,10.50	సినీపోలిస్ - మాల్ 10.00,1.15,4.30,7.45,11.00
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 9.30,12.45,3.55,7.05,10.15	సుజనా ఫోరమ్ - కూకట్‌పల్లి (టికెట్ ధర : 200/- 250/-) 9.30,12.50,4.10,6.40,7.30,10.00,10.50	సినీపోలిస్ - నాగారం 10.00,1.15,4.30,7.45,11.00
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.00,1.00,3.40,4.20,7.40,11.00	మంజీరామాల్ - కూకట్‌పల్లి 9.30,12.40,4.10,4.40,7.30,10.50	లక్ష్మీనరసింహ - మియాపూర్ 10.00,1.15,4.30,7.45,11.00
ఫోరమ్ మాల్ - కూకట్‌పల్లి 9.50,12.05,1.00,2.50,4.20, 7.00,7.40,10.20,11.00	మంజీరామాల్ - కూకట్‌పల్లి 9.45,1.05,4.25,7.45,11.05	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.00,1.15,4.30,7.45,11.00
ఆర్.కె. - బంజారాహిల్స్ 10.00,1.00,4.30,7.50,11.00	ఎస్.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 10.00,1.10,4.30,7.50,11.00	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.00,1.15,4.30,7.45,11.00
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 10.00,1.20,4.00,4.40,7.20,10.40	మంత్రామాల్ - అత్తాపూర్ 10.00,1.10,4.25,7.45,11.00	జీవీకే మాల్ - కూకట్‌పల్లి 11.00,2.15,5.30,8.45
గలేరియా - పంజాగుట్ట 10.05,12.05,1.25,4.10,7.00,7.40,10.40	సుధా - శాలిబండ 10.00,1.15,4.30,7.45,11.00	మూవీటైమ్ - అమీర్‌పేట 10.10,1.00,4.00,7.00,10.30
ఐకాన్ - హైటెక్‌సిటీ 10.00,1.10,4.30,7.50,11.00	ఏషియన్ మాల్ - ఉప్పల్ 10.00,1.10,4.30,7.50,11.10	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 11.00,2.00,5.00,8.00,11.00
సినిమా - ఎర్రమంజిల్ 10.00,1.20,3.50,7.10,7.40,10.30,11.00	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.15,1.20,4.30,7.35,10.40	ప్రైమ్‌మాల్ - సన్షైన్‌నగర్ 10.10,1.00,4.00,7.00,10.30
సినిమా - ముసారాంబాగ్ 10.00,1.20,3.50,4.40,7.10,10.30	ఏషియన్ శివ్ - ఎన్.కొండాపూర్ 10.20,1.25,4.30,7.40,10.45	టివోలి - సికింద్రాబాద్ 10.20,1.25,4.30,7.35,10.45
ప్రిస్టేజ్‌మాల్ - గచ్చిబౌలి 10.05,12.25,4.05,7.40,11.00	పీవీఆర్ ప్రెస్టేజ్ - కొంపల్లి 10.20,1.25,4.30,7.35,10.40	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 10.10,1.10,4.20,7.35,10.45
అట్రియమ్ - గచ్చిబౌలి 10.05,12.25,4.10,7.40,11.00	ఏషియన్ సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.10,1.15,4.20,7.25,10.30	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.00,9.15
ఎస్2 సినిమాస్ - మల్లాపూర్ 10.05,1.25,4.05,7.40,11.00	ఏషియన్ రాధిక - కాప్రా 10.00,1.10,4.30,7.40,11.00	షా ఘౌస్‌ - చింతల్ 11.15,2.30,6.15,9.30
ఆర్.కె.మాల్ - బంజారాహిల్స్ 10.10,1.20,3.00,4.45,7.45,11.00	ఎంట్రాప్ మాల్ - అత్తాపూర్ 10.25,1.30,4.30,7.35,10.45	మూవీమాక్స్ - ఎ.ఎస్.రావునగర్ 9.00,12.15,3.30,6.45,10.00
ఎం.బి.మాల్ - కాచిగూడ 9.30,12.40,4.00,7.20,10.40	ఎంట్రాప్ సినీస్క్వేర్ - నార్సింగి 10.15,1.20,4.25,7.30,10.40	జె.పి సినిమాస్ - చందానగర్ 10.10,1.15,4.20,7.25,10.30

భ్రమరాంబ - కూకట్‌పల్లి 2.30,9.30 | ఈశ్వర్ 70 - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00 | శ్రీ సాయిరాం 70 - మల్కాజ్‌గిరి 11.15,2.30,6.15,9.30 | విశాల్ 70 - బాలానగర్ 11.15,2.15,6.15,9.15 | ... 11.00,2.00,6.00,9.00 | 11.15,2.15,6.15,9.15 | 11.30,2.30,6.30,9.30

వరంగల్ | **కరీంనగర్** | **నల్గొండ** | **ఖమ్మం** | **మహబూబ్‌నగర్** | **ఆదిలాబాద్** | **మెదక్** | **నిజామాబాద్** | **రంగారెడ్డి** | **రాయచూర్**

TRUE LOVE TRUE HIT **నేడే** చూడండి



(టికెట్ ధర : 110/- 80/- 50/-)


సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
రాజధాని 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ 2.00,9.00
తాళ్ళూరి 70ఎంఎం - ఇసిఐఎల్ 11.00,6.00

మల్టీప్లెక్స్ టికెట్ ధర : 150/-

ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.35,1.50,4.50	ప్రిస్టేజ్‌మాల్ - గచ్చిబౌలి 1.15,10.50	ఏషియన్ మాల్ - ఉప్పల్ 10.30,11.00
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 9.45,5.45,11.00	అట్రియమ్ - గచ్చిబౌలి 1.10,7.45	టివోలి - సికింద్రాబాద్ 1.50,7.50
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.05,4.20	ఎస్2 సినిమాస్ - మల్లాపూర్ 1.15,11.00	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 1.50,7.30
ఆర్.కె.మాల్ - బంజారాహిల్స్ 1.10,10.40	ఏషియన్ శివ్ - ఎన్.కొండాపూర్ 2.00,4.20	పీవీఆర్ ప్రెస్టేజ్ - కొంపల్లి 1.45,4.40
జిఎస్ఎమ్ - మియాపూర్ 3.50,10.30	సినీపోలిస్ - మాల్ 2.00,4.20	ఏషియన్ సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.40,1.35,7.30
సుజనా ఫోరమ్ - కూకట్‌పల్లి 1.25,7.25	సినీపోలిస్ - నాగారం 2.00,4.20	ఏషియన్ రాధిక - కాప్రా 10.30,1.35
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 4.20,10.30	లక్ష్మీనరసింహ - మియాపూర్ 7.30pm	ఎంట్రాప్ మాల్ - అత్తాపూర్ 4.40,7.30
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.25,7.15	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 7.30pm	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 1.40,4.35,7.20
ఫోరమ్ మాల్ - కూకట్‌పల్లి 1.30,7.35	మూవీటైమ్ - అమీర్‌పేట 4.20pm	జె.పి సినిమాస్ - చందానగర్ 4.25,10.35
ఆర్.కె. - బంజారాహిల్స్ 1.30pm	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 7.00pm	జీవీకే మాల్ - కూకట్‌పల్లి 11.30,6.20
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 12.50,10.50	ప్రైమ్‌మాల్ - సన్షైన్‌నగర్ 1.35,11.10	మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.30,4.30
గలేరియా - పంజాగుట్ట 10.00,7.15	ఎస్.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 10.30,4.50	ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 2.30pm
ఐకాన్ - హైటెక్‌సిటీ 12.40,10.40	మంత్రామాల్ - అత్తాపూర్ 1.30,7.50	షా ఘౌస్‌ - చింతల్ 1.00,10.15
సినిమా - ఎర్రమంజిల్ 4.20,11.00	సుధా - శాలిబండ 10.05,7.25	మూవీమాక్స్ - ఎ.ఎస్.రావునగర్ 4.45,11.15
సినిమా - ముసారాంబాగ్ 4.55,7.35		

జెమిని ఎ/సి - వరంగల్ | సినిమా ఎ/సి - కరీంనగర్ | శ్రీదేవి ఎ/సి - హన్మకొండ | రామలక్ష్మి - వరంగల్ | తిరుమల - మహబూబ్‌నగర్ | తిరుమల 70ఎంఎం - ఖమ్మం | దేవి 70 - నిజామాబాద్ | జీవా 70 - నిజామాబాద్ | సినిమాస్ 70 - ఆర్మూర్ | విద్యానగర్ 70ఎంఎం - కోదాడ | జెమిని ఎ/సి - మంచిర్యాల | ప్రతిమ ఎ/సి - కరీంనగర్ | విలాస్ సినీప్లెక్స్ - మిర్యాలగూడ | GHR కాంప్లెక్స్ - కోదాడ | వెంకటేశ్వర 70 - గద్వాల్ | సాయిబాబా - హుజూర్‌నగర్



MUKTA A2 CINEMAS	RAMAKRISHNA GLITTERATI
AMB CINEMAS GACHHIBOWLI	PRASADS MULTIPLEX NTR GARDENS
PVR INOX	CYBERABAD INORBIT MALL - MADHAPUR | SUJANA FORUM PRISTAGE MALL - KPHB | ICON HI-TECH - MADHAPUR | NEXT GALLERIA MALL - PANJAGUTTA | IRRAM MANZIL | MUSARAMBAGH | CENTRAL MALL - PANJAGUTTA | RK MALL - BANJARA HILLS | ATRIUM MALL - GACHIBOWLI | PRESTON PRIME - GACHIBOWLI | S2 CINEMAS - MALLAPUR | GVK ONE - BANJARA HILLS | MP MALL - KACHIGUDA | GSM MALL - MIYAPUR | SATTVA NECKLACE MALL - KAVADIGUDA | ASHOKA - KUKATPALLI |
Cinepolis	LULU MALL - KUKATPALLY | MANTRA MALL - ATTAPUR | CCPL - MALKAJGIRI | SUDHA - SHALIBANDA | DSL VIRTUE MALL - UPPAL
Miraj	SHALINI SIVANI - DSKN | BALANAGAR | CHNADRA NAGAR | MIYAPUR | MALKAJGIRI
ASIAN	CINE PLANET - KOMPALLY | M CUBE MALL - ATTAPUR | — AAA CINEMAS AMEERPET
MOVIE TIME	GACHHIBOWLI | AMEERPET | SKY MALL SANATH NAGAR — TIVOLI SECUNDERABAD
INDRA	VENKATARAMANA COMPLEX - KACHIGUDA — AMR MALL - MOULALI
PRIYA THEATRE MALLAPALLI	METRO THEATRE BAHADURPURA — SAI RAJA MUSHEERABAD

వాలెంటైన్స్ డే శుభాకాంక్షలతో


ఈనెల 14న బ్రహ్మాండమైన విడుదల



ఎ.ఎం.బి. సినిమాస్ - గచ్చిబౌలి 10.05,4.00,7.15	ఏషియన్ సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.45,1.55,7.30	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.00
ఫోరమ్ మాల్ - కూకట్‌పల్లి	ఏషియన్ రాధిక - కాప్రా 1.30,7.40	షా ఘౌస్‌ - చింతల్ 11.15,6.15
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్		
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.15,1.25,7.30	ఎంట్రాప్ మాల్ - అత్తాపూర్ 10.40,1.30,7.35	లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ 11.20,2.45,6.20,9.35
ఏషియన్ శివ్ - ఎన్.కొండాపూర్ 10.30,1.35,4.40,7.45,10.50	ఎంట్రాప్ సినీస్క్వేర్ - నార్సింగి	జె.పి సినిమాస్ - చందానగర్ 10.00,1.10,7.25
పీవీఆర్ ప్రెస్టేజ్ - కొంపల్లి	10.35,4.40,7.25	
భ్రమరాంబ 70 - కూకట్‌పల్లి 11.30,6.30	స్వప్న కాంప్లెక్స్ ఎ/సి - కాటేదాన్ 11.15,6.00	లక్ష్మీ 70ఎంఎం - కర్మన్‌ఘాట్
మేఘా 70 ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్	తారకరామ 70 ఎ/సి - కాచిగూడ 8.00,11.15	ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 6.00pm
శ్రీ కాంప్లెక్స్ 70 ఎ/సి - కూకట్‌పల్లి		మహాలక్ష్మి 70ఎంఎం - కొత్తపేట 11.15,6.15
BR హైటెక్ 70 - మాదాపూర్		

జెమిని ఎ/సి - వరంగల్ | శ్రీదేవి ఎ/సి - హన్మకొండ | తిరుమల - మహబూబ్‌నగర్ | దేవి 70 - నిజామాబాద్


ఈనెల 15న బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ
మేఘా 70ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్

లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	
ఎ.ఎం.బి. సినిమాస్ - గచ్చిబౌలి	ఏషియన్ సినీస్క్వేర్ - ఆర్.సి.పురం	
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	జిఎస్ఎమ్ - మియాపూర్	సినీపోలిస్ - మాల్
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	సుజనా ఫోరమ్ సత్య - కూకట్‌పల్లి	సినీపోలిస్ - నాగారం
ఫోరమ్ మాల్ - కూకట్‌పల్లి	మంజీరామాల్ - కూకట్‌పల్లి	లక్ష్మీనరసింహ - మియాపూర్
ఆర్.కె. - బంజారాహిల్స్	ఎస్.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్	మంత్రామాల్ - అత్తాపూర్	జీవీకే మాల్ - కూకట్‌పల్లి
గలేరియా - పంజాగుట్ట	సుధా - శాలిబండ	మూవీటైమ్ - అమీర్‌పేట
ఐకాన్ - హైటెక్‌సిటీ	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
సినిమా - ఎర్రమంజిల్	పీవీఆర్ ప్రెస్టేజ్ - కొంపల్లి	ప్రైమ్‌మాల్ - సన్షైన్‌నగర్
సినిమా - ముసారాంబాగ్	ఏషియన్ శివ్ - ఎన్.కొండాపూర్	టివోలి - సికింద్రాబాద్
ప్రిస్టేజ్‌మాల్ - గచ్చిబౌలి	ఏషియన్ గంగా - ఉప్పల్	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
అట్రియమ్ - గచ్చిబౌలి	ఏషియన్ రాధిక - కాప్రా	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
ఎస్2 సినిమాస్ - మల్లాపూర్	ఎంట్రాప్ మాల్ - అత్తాపూర్	షా ఘౌస్‌ - చింతల్
ఆర్.కె.మాల్ - బంజారాహిల్స్	ఏషియన్ సినీ స్క్వేర్ - ఉప్పల్	మూవీమాక్స్ - ఎ.ఎస్.రావునగర్
ఎం.బి.మాల్ - కాచిగూడ	ఎంట్రాప్ సినీస్క్వేర్ - నార్సింగి	జె.పి సినిమాస్ - చందానగర్
		మరియు మీ అభిమాన థియేటర్లలో

ఈనెల 16న బ్రహ్మాండమైన విడుదల



దేవి 70 ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	జిఎస్ఎమ్ సత్య - కూకట్‌పల్లి	సినీపోలిస్ - మాల్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	సుజనా ఫోరమ్ - కూకట్‌పల్లి	సినీపోలిస్ - నాగారం
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	మంజీరామాల్ - కూకట్‌పల్లి	లక్ష్మీనరసింహ - మియాపూర్
ఫోరమ్ మాల్ - కూకట్‌పల్లి	ఎస్.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
ఆర్.కె. - బంజారాహిల్స్	మంత్రామాల్ - అత్తాపూర్	జీవీకే మాల్ - కూకట్‌పల్లి
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్	సుధా - శాలిబండ	మూవీటైమ్ - అమీర్‌పేట
గలేరియా - పంజాగుట్ట	ఏషియన్ మాల్ - ఉప్పల్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
ఐకాన్ - హైటెక్‌సిటీ	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	ప్రైమ్‌మాల్ - సన్షైన్‌నగర్
సినిమా - ఎర్రమంజిల్	ఏషియన్ శివ్ - ఎన్.కొండాపూర్	టివోలి - సికింద్రాబాద్
సినిమా - ముసారాంబాగ్	పీవీఆర్ ప్రెస్టేజ్ - కొంపల్లి	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ప్రిస్టేజ్‌మాల్ - గచ్చిబౌలి	ఏషియన్ గంగా - ఉప్పల్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
అట్రియమ్ - గచ్చిబౌలి	ఏషియన్ రాధిక - కాప్రా	షా ఘౌస్‌ - చింతల్
ఎస్2 సినిమాస్ - మల్లాపూర్	ఎంట్రాప్ మాల్ - అత్తాపూర్	లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్
ఆర్.కె.మాల్ - బంజారాహిల్స్	ఏషియన్ సినీ స్క్వేర్ - ఉప్పల్	మూవీమాక్స్ - ఎ.ఎస్.రావునగర్
ఎం.బి.మాల్ - కాచిగూడ	ఎంట్రాప్ సినీస్క్వేర్ - నార్సింగి	జె.పి సినిమాస్ - చందానగర్
శ్రీ రాములు - మూసాపేట్		మరియు మీ అభిమాన థియేటర్లలో

'హస్తం' ఖాతాలోకి కోదాడ

● చైర్‌పర్సన్‌గా ప్రమీల, వైస్ చైర్మన్‌గా కోటేశ్వరరావు ఎంపిక

కోదాడ, జనవరి 27: సూర్యాపేట జిల్లా కోదాడ మునిసిపాలిటీ బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ ఖాతాలో చేరిపోయింది. కోదాడ మునిసిపాలిటీలో 35మంది కౌన్సిలర్లు ఉన్నారు. గత నెల 27న చైర్‌పర్సన్ వనపర్తి శిరీష, వైస్ చైర్మన్ వెంపటి పద్మపై అవిశ్వాస తీర్మానం పెట్టగా, 29 మంది కౌన్సిలర్లు చైర్‌పర్సన్, వైస్ చైర్మన్‌కు వ్యతిరేకంగా ఓటు వేశారు. దీంతో అవిశ్వాసం నెగ్గినట్లయ్యింది. ఫలితంగా వనపర్తి శిరీష, వెంపటి పద్మలు పదవిని కోల్పోయినట్లు ఆర్డీవో సూర్యనారాయణ తెలిపారు. ఈ నేపథ్యంలో ఎన్నికల సంఘం సూచనమేరకు ఎన్నికల అధికారి ఆర్డీవో శనివారం చైర్‌పర్సన్, వైస్‌చైర్మన్ పదవికి విశ్వాస పరీక్ష నిర్వహించారు. పరీక్షకు 29 మంది హాజరుకాగా, ఐదుగురు గైర్హాజరయ్యారు. ఒకరు మృతి చెందారు. కాగా 2వార్డు నుంచి గెలిచిన సామినేని ప్రమీల చైర్‌పర్సన్‌గా, 6వ వార్డు నుంచి గెలిచిన కందుల కోటేశ్వరరావు వైస్ చైర్మన్‌లుగా ఎన్నికల అధికారి ఎన్నిక నిర్వహించారు. హాజరైన 29మంది కౌన్సిలర్లు వారికి అనుకూలంగా ఓటు వేయటంతోపాటు, ఏకగ్రీవంగా ఎన్నుకోవటంతో అధికారికంగా వారిపేర్లను ఆర్డీవో ప్రకటించారు. దీంతో చైర్‌పర్సన్‌గా సామినేని ప్రమీల, వైస్ చైర్మన్‌గా కందుల కోటేశ్వరరావు ఎన్నికయ్యారు.


బాధ్యతలు స్వీకరిస్తున్న చైర్‌పర్సన్ ప్రమీల

పార్టీ బలాబలాలు

కోదాడ మునిసిపాలిటీలో 35 వార్డులు ఉన్నాయి. కాగా 2020లో జరిగిన మునిసిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి 25 మంది కౌన్సిలర్లు గెలుపుపొందగా, కాంగ్రెసు 8, టీడీపీ ఒకటి, సీపీఐ ఒకటి గెలుచుకున్నాయి. కాగా 25వార్డు బీఆర్ఎస్ కౌన్సిలర్ చింతనాగమణి ఇటీవల మృతి చెందగా, ఆపార్టీ నుంచి 24మంది కౌన్సిలర్లు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. బీఆర్ఎస్ నుంచి చైర్‌పర్సన్‌గా వనపర్తి శిరీష, వైస్ చైర్మన్‌గా వెంపటి పద్మ ఉన్నారు. గత సంవత్సరం జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో బీఆర్ఎస్‌కు చెందిన ఎనిమిది మంది కౌన్సిలర్లు కాంగ్రెసులో చేరారు. దీంతో ఆపార్టీ బలం 24 నుంచి 16కు తగ్గింది. అదేవిధంగా అసెంబ్లీ ఎన్నికల సమయంలో బీఆర్ఎస్‌కు చెందిన మరో 11మంది కౌన్సిలర్లు కాంగ్రెసు వైపు మొగ్గు చూపటం, ఎన్నికలలో కాంగ్రెసు గెలవటంతో చైర్‌పర్సన్, వైస్‌పర్సన్‌పై అవిశ్వాసానికి కాంగ్రెసు రంగం సిద్ధంచేసింది. ఫలితంగా బీఆర్ఎస్‌కు ఐదుగురు కౌన్సిలర్లు మిగిలారు. శనివారం జరిగిన అవిశ్వాస తీర్మానానికి వారు హాజరుకాలేదు. దీంతో విశ్వాస పరీక్ష నల్లేరు మీద నడకలాగా సాగింది. కొత్తగా ఎంపికైన చైర్‌పర్సన్, వైస్ చైర్మన్‌లను పలువురు అభినందించారు.

హాలియాలో అవిశ్వాసం

హాలియా, ఫిబ్రవరి 10: హాలియా మునిసిపాలిటీ చైర్మన్ వెంపటి పార్వతమ్మ శంకరయ్య, వైస్‌చైర్మన్ నల్లగొండ సుధాకర్‌లపై అవిశ్వాస తీర్మానం పెట్టాలని మునిసిపాలిటీ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు శనివారం కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు కౌన్సిలర్లు మాట్లాడుతూ హాలియా మునిసిపాలిటీలో డ్రైనేజీ, మంచినీటి సమస్యలు అన్ని వార్డుల్లో ప్రధానంగా ఉన్నాయన్నారు. మునిసిపాలిటీ చైర్‌పర్సన్ వ్యక్తిగత కారణాలతో ఉన్నందున మునిసిపాలిటీలో సమావేశాలు ఏర్పాటు చేయక నాలుగు నెలలైందని అన్నారు. మునిసిపల్ సమావేశాలు ఏర్పాటు చేయకపోవడంతో ఎక్కడి సమస్యలు అక్కడే ఉండి పాలన మొత్తం అస్తవ్యస్తంగా మారిందని అన్నారు. తక్షణమే చైర్మన్, వైస్‌చైర్మన్లపై అవిశ్వాస తీర్మానం పెట్టాలని వినతిపత్రంలో కోరారు. కార్యక్రమంలో మునిసిపాలిటీ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, వార్డు కౌన్సిలర్లు యడవల్లి అనుపమనరేందర్‌రెడ్డి, అన్నెపాక శ్రీనివాస్, గౌని సుధారాణిరాజారమేష్‌యాదవ్, పిల్లి చంద్రకళఆంజనేయులు, ప్రసాద్ నాయక్, తక్కెళ్లపల్లి ఎల్లమ్మ, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాకునూరి నారాయణగౌడ్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గౌని రాజారమేష్‌యాదవ్, తక్కెళ్లపల్లి సైదులు పాల్గొన్నారు.


కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న కౌన్సిలర్లు

పగలు రెక్కీ.. రాత్రి ఇళ్లల్లో దొంగతనాలు

సూర్యాపేటక్రైం, ఫిబ్రవరి 10: పగలు రెక్కీ నిర్వహించి రాత్రి సమయాల్లో ఇళ్లలో దొంగతనాలు చేస్తున్న ఓ పాత నేరస్థుడిని సూర్యాపేట జిల్లా పోలీసులు అరెస్ట్ చేశారు. కేసుకు సంబంధించిన వివరాలను జిల్లా ఎస్పీ రాహుల్‌హెగ్డే బీకే శనివారం వెల్లడించారు. ఖమ్మంలోని పాండురంగాపురం సమీపంలోని బల్లెపల్లికి చెందిన పెయింటింగ్ పని చేసే సంపటి ఉమాప్రసాద్ శనివారం గతంలో దొంగతనం చేసిన సొమ్ముతో కొనుగోలు చేసిన స్కూటీపై సూర్యాపేటలోని ఎంజీరోడ్డులో గల శ్రీనివాస లాడ్జికి వచ్చాడు. 2017లో దొంగతనాలు చేసి సులువుగా డబ్బు సంపాదించాలని కేరళకు వెళ్లి అక్కడ లాడ్జిల్లో ఉంటూ పోర్ట్ పీఎస్, పెట్టహ పీఎస్ పరిధిలో దొంగతనాలు చేసి పోలీసులకు పట్టుపడ్డాడు. మూడు నెలలు జైలులో ఉన్న తర్వాత బెయిల్‌పైవచ్చాడు. 9 డిసెంబరు 2023 నుంచి దొంగతనాలు చేయడం ప్రారంభించాడు. సూర్యాపేటలోని శ్రీనివాస లాడ్జిలో ఉంటూ పగటి పూట తాళం వేసిన ఇళ్లను రెక్కీ చేసి రాత్రి సమయంలో కట్టర్ సాయంతో తాళాలు పగలగొట్టి ఇంట్లోకి చొరబడి ఇంట్లో భద్రపరుచుకున్న వెండి, బంగారు ఆభరణాలు, నగదు అపహరించి హైద్రాబాద్‌కు వెళ్లి అక్కడ కొంత దాచుకుని మిగిలిన దానిలో అతడి మిత్రులైన ఖమ్మం జిల్లా పువ్వాడ ఉదయ్‌నగర్‌కు చెందిన కారు డ్రైవర్ తెలనాగి మురుగేష్, పాండురంగాపురానికి చెందిన కారు డ్రైవర్ మహ్మద్ అంజద్‌పాష, హైదరాబాద్‌లోని మల్కాజిగిరికి చెందిన విద్యార్థి రోషన్‌కుమార్‌సింగ్‌లకు ఇచ్చేవాడు. వస్తువులను కుదువపెట్టి ఆ డబ్బులతో ఆన్‌లైన్ బెట్టింగ్‌లు ఆడుతూ, విహార యాత్రలు చేస్తూ జల్సాలు చేస్తున్నారు. ఉమాప్రసాద్ సూర్యాపేటలో గతేడాది డిసెంబరు 13వ తేదీన క్రిష్ణాకాలనీ, విద్యానగర్, ఏవీ ఎన్‌క్లేవ్, అంజనాపురికాలనీ, భగత్‌సింగ్‌నగర్ ప్రాంతాల్లో చోరీలకు పాల్పడినట్లు అంగీకరించాడు. అతడి వద్ద లభించిన స్కూటీతో పాటు కొన్ని ఆభరణాలు కూడా సూర్యాపేటలో చోరీ చేసినవి అని తెలిపాడు. చోరీ చేసిన వెండి, బంగారు ఆభరణాలు, విదేశీ నోట్లు, డైమండ్ నక్లెస్ ఖమ్మంలోని తన ఇంట్లో భద్రపరిచినట్లు తెలిపాడు. ఉమాప్రసాద్‌ను తీసుకుని పట్టణ పోలీసులు ఖమ్మంలోని నివాసానికి వెళ్లి మొత్తం 8తులాల బంగారు ఆభరణాలు, 5700 విదేశీ కరెన్సీ, స్కూటీ, బైక్, చోరీలకు ఉపయోగించిన కట్టర్‌ను స్వాధీనం చేసుకున్నారు.

విద్యార్థినుల జంట ఆత్మహత్యలపై స్పందనేదీ?

● అసెంబ్లీలో ఏ ఒక్కపార్టీ స్పందించక పోవడం సరికాదు ● బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్


హాస్టల్‌లో వివరాలు తెలుసుకుంటున్న ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

భువనగిరి టౌన్, ఫిబ్రవరి 10: భువనగిరి ఎస్సీ సంక్షేమ హాస్టల్ విద్యార్థినులు భవ్యశ్రీ, వైష్ణవి ఆత్మహత్యలు ప్రభుత్వం చేసిన హత్యేనని, సంక్షేమ హాస్టళ్ల నిర్వహణలో నాటి, నేటి ప్రభుత్వాలు చూపుతున్న వివక్షతోనే దారుణాలు జరుగుతున్నాయని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. శనివారం ఆయన జిల్లాకేంద్రంలోని హాస్టల్‌ను పరిశీలించి భవ్యశ్రీ, వైష్ణవి కుటుంబసభ్యులను పరామర్శించి మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఇద్దరు విద్యార్థినుల ఆత్మహత్య ఘటనను అసెంబ్లీలో ఏఒక్క పార్టీ సభ్యులు ప్రస్తావించకపోవడం అమానుషమని, ఆ ఇద్దరు బాలికలు పేద, బలహీన వర్గాలకు చెందినవారు కావడంతోనే మృత్యువులోనూ వివక్షకు గురవుతున్నారన్నారు. నాటి దిశ ఘటనపై స్పందించిన ప్రభుత్వం, అధికారులు, సమాజం, మీడియా నేటి భవ్యశ్రీ, వైష్ణవి ఆత్మహత్యలపై ఎందుకు స్పందించడం లేదన్నారు. పాలకులు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు తమ అక్రమాలు, భూ దందాలకోసం నిధులను దుర్వినియోగం చేస్తూ సంక్షేమ వసతి గృహాల నిర్వహణ, విద్యారంగాన్ని విస్మరిస్తుండడంతో లక్షలాది మంది విద్యార్థులు మానసిక రుగ్మత, అరకొర వసతులతో ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరి మూడు నెలలు గడుస్తున్నా విద్యా, సంక్షేమ శాఖల మంత్రులు లేకపోవడం కాంగ్రెస్ చిత్తశుద్ధిని తెలియజేస్తోందన్నారు. ఇద్దరు విద్యార్థినులు ఆత్మహత్య చేసుకొని తొమ్మిది రోజులు గడుస్తున్నా దర్యాప్తు చేయని ప్రభుత్వం మాత్రం న్యాయం చేయాలని ఆందోళనలు చేసిన అన్ని పార్టీల కార్యకర్తలపై కేసులు నమోదు చేయడం అమానుషమన్నారు. ప్రజా గొంతుకలను నొక్కి వేయడంలో మాజీ సీఎం కేసీఆర్ అనుసరించిన తీరునే నేటి సీఎం రేవంత్‌రెడ్డి అనుసరిస్తున్నారనే దానికి కేసుల నమోదే ఉదాహరణ అని అన్నారు. సంక్షేమ వసతి గృహాలు, ఆశ్రమ, గురుకుల, పాఠశాలల నిర్వహణ, పక్కా భవనాలు, బిల్లుల విడుదలలో ప్రభుత్వాలు చూపిన వివక్షతను తాళలేకే తాను ఉద్యోగానికి రాజీనామా చేశానని పేర్కొనాడు. విద్యార్థినుల ఆత్మహత్యపై పారదర్శకంగా విచారణ జరిపి దోషులుగా తేలిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, మృతుల కుటుంబాలకు రూ.కోటి చొప్పున ఎక్స్‌గ్రేషియా చెల్లించి ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వాలన్నారు. విద్యార్థినుల ఆత్మహత్య ఘటనపై ఈ నెల 12న హైదరాబాద్ సంక్షేమ భవన్ ఎదుట మహాధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. పిల్లల ఆత్మహత్యపై తల్లిదండ్రులకు ఉన్న అనుమానాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు. అనంతరం హాస్టల్ ప్రాంగణంలోనే విద్యార్థినుల తల్లిదండ్రులను పరామర్శించారు. న్యాయం జరిగే వరకూ బీఎస్పీ పోరాడుతుందని ఓదార్చారు. ఆయన వెంట బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు ఉప్పల జహంగీర్, నాయకులు ఉన్నారు.

మమ్మల్ని ఎవరూ సంప్రదించడం లేదు : మృతుల తల్లిదండ్రులు

తమ పిల్లలు ఆత్మహత్య చేసుకొని తొమ్మిది రోజులు గడుస్తున్నా ఇంత వరకు ఏ ఒక్క అధికారి మమ్మల్ని సంప్రదించడం లేదని భవ్యశ్రీ తల్లిదండ్రులు కోడి కృష్ణ, లలిత, వైష్ణవి తండ్రి గాదె రాజు ఆవేదన వ్యక్తంచేశారు. శనివారం భువనగిరికి వచ్చిన వీరు పిల్లలు ఆత్మహత్య చేసుకున్న హాస్టల్ గదిని పరిశీలించి కన్నీరుమున్నీరయ్యారు. న్యాయం చేయాలంటూ డీసీపీ రాజేష్ చంద్రను కలిసేందుకు కార్యాలయానికి వెళ్లగా అతను అందుబాటులో లేరని తెలిపారు. ఎఫ్ఐఆర్, పోస్టుమార్టం నివేదిక కోసం పట్టణ పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు. అయితే ఎఫ్ఐఆర్ కాపీని ఇదివరకే అందజేశామని, పోస్టుమార్టం రిపోర్టును కోర్టు ద్వారా పొందాలని పోలీసులు సూచించారు. వారివెంట యాదవ సంఘం నాయకులు పుట్ట వీరేష్‌యాదవ్, సురేష్, కొడారి వెంకటేష్ తదితరులు ఉన్నారు.

యాదాద్రి డిప్యూటీ కలెక్టర్ నాగలక్ష్మి బదిలీ

భువనగిరి టౌన్: భువనగిరి ఎస్సీ హాస్టల్‌లో ఆత్మహత్యకు పాల్పడిన భవ్యశ్రీ, వైష్ణవి ఉదంతంపై విచారణ చేస్తున్న డిప్యూటీ కలెక్టర్ నాగలక్ష్మి బదిలీ అయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం శనివారం చేసిన సాధారణ బదిలీల్లో భాగంగా ఆమెను జహీరాబాద్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా బదిలీ చేస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. దీంతో ఇద్దరు విద్యార్థినుల ఆత్మహత్య విచారణకు తాత్కాలిక బ్రేక్ పడే అవకాశాలు ఉన్నాయి.

ఉత్సాహంగా ఖోఖో ఛాంపియన్‌షిప్ పోటీలు


మహిళా జట్ల మధ్య కొనసాగుతున్న పోటీలు

భువనగిరి టౌన్, ఫిబ్రవరి 10 : తెలంగాణ 56వ సీనియర్స్ ఖోఖో ఛాంపియన్‌షిప్ పోటీలు యాదాద్రిభువనగిరి జిల్లా కేంద్రంలో ఉత్సాహంగా కొనసాగుతున్నాయి. రెండో రోజు శనివారం మహిళా, పురుషుల జట్లు 14 మ్యాచ్‌లు జరిగాయి. మ్యాచ్‌లను క్రీడాభిమానులు ఉత్కంఠగా వీక్షిస్తూ ప్రోత్సహిస్తున్నారు. సీనియర్ క్రీడాకారులను, అసోసియేషన్ ప్రతినిధులను సత్కరించారు. పోటీల నిర్వాహణ తీరును పలువురు ప్రశంసించారు.

తెలంగాణలోనే తొలి సారిగా

మ్యాట్‌లపై తెలంగాణలోనే తొలిసారిగా భువనగిరిలో రాష్ట్ర స్థాయి ఖోఖో మీట్‌ను నిర్వహిస్తుండడంపై క్రీడాకారులు, కోచ్‌లు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటివరకు రాష్ట్రంలో అన్ని స్థాయిల పోటీలు మట్టి గ్రౌండ్లలోనే జరగ్గా, క్రీడాకారుల ప్రాక్టీస్ కూడా స్థానిక గ్రౌండ్లలోనే జరుగుతుండడంతో మ్యాట్‌లపై జరిగే జాతీయస్థాయి టోర్నీలల్లో రాష్ట్ర క్రీడాకారులు ప్రతిభ చూపలేకపోతున్నారని కోచ్‌లు, సీనియర్ క్రీడాకారులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో తొలిసారిగా మ్యాట్‌లపై నిర్వహించిన తీరు అభినందనీయమని ఇదే తరహాను రాష్ట్రమంతటా కొనసాగించాలని కోరుతున్నారు.

రెండో రోజు మ్యాచ్‌లు ఇలా..

మహిళల విభాగంలో మహబూబ్‌నగర్ జట్టు ఖమ్మంపై 10-8 పాయింట్లు, రంగారెడ్డి జట్టు ఆదిలాబాద్‌పై 8-5, హైదరాబాద్ జట్టు మెదక్‌పై 13-6, నల్లగొండ జట్టు నిజామాబాద్‌పై 9-3, మహబూబ్‌నగర్ జట్టు వరంగల్‌పై 9-1, రంగారెడ్డి జట్టు కరీంనగర్‌పై 13-2, ఖమ్మం జట్టు నిజామాబాద్‌పై 12-11, ఆదిలాబాద్ జట్టు మెదక్‌పై 6-5 పాయింట్ల తేడాతో గెలుపొందాయి. పరుషుల విభాగంలో కరీంనగర్ జట్టు మెదక్‌పై 15-11, వరంగల్ జట్టు నల్లగొండపై 11-10, ఆదిలాబాద్ జట్టు నిజామాబాద్‌పై 15-8, ఖమ్మం జట్టు మహబూబ్‌నగర్‌పై 12-8, వరంగల్ జట్టు హైదరాబాద్‌పై 14-12, కరీంనగర్ జట్టు రంగారెడ్డిపై 15-14 పాయింట్ల తేడాలో తెలుపొందాయి.

నల్లగొండలో రైల్వేట్రాక్‌పై
పసికందు మృతదేహం

● పోలీసుల అదుపులో పాప తండ్రి


నల్లగొండటౌన్, ఫిబ్రవరి 10: అప్పుడే పుట్టిన పసికందు మృతదేహాన్ని రేల్వేట్రాక్‌పై వదిలి వెళ్లిన సంఘటన నల్లగొండ పట్టణ సమీపంలో చోటుచేసుకుంది. రైల్వేపోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... నార్కట్‌పల్లి మండలం తొండ్లాయి గ్రామానికి చెందిన ఓ గర్భిణి పది రోజుల క్రితం ప్రసవానికి జిల్లా కేంద్ర ఆసుపత్రికి వచ్చింది. శుక్రవారం ఆమె కవలలకు జన్మనిచ్చింది. అందులో ఒక పాప మృతి చెందటంతో సదరు మహిళ భర్త పసికందు మృతదేహాన్ని పానగల్ ఫ్లైఓవర్ బ్రిడ్జి సమీపంలోని ట్రాక్‌పై వదిలివెళ్లిపోయాడు. అయితే ట్రాక్‌మన్ పట్టాలపై పసికందు మృతదేహాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం అందించాడు. పోలీసులు అక్కడికి చేరుకొని మృతదేహాన్ని మార్చురీకి తరలించారు. అనంతరం ఆస్పత్రిలో విచారించగా పాప నార్కట్‌పల్లి మండలానికి చెందిన దంపతులకు జన్మించినట్లు గుర్తించారు. ఈ మేరకు పసికందు తండ్రిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు రైల్వే ఎస్‌హెచ్‌వో సాలకమ్మ తెలిపారు.


రైల్వేట్రాక్‌పై పసికందు మృతదేహం

అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి

● శాలిగౌరారం మండలం పెర్కకొండారంలో ఘటన

శాలిగౌరారం, ఫిబ్రవరి 10: అనుమానాస్పద స్థితిలో ఒక యువకుడు మృతి చెందాడు. ఈ సంఘటన శాలిగౌరారం మండల పెర్కకొండారంలో శనివారం చోటుచేసుకుంది. ఎస్ఐ ఐలయ్య, మృతుడి చంద్రయ్య తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని పెర్కకొండారం గ్రామానికి చెందని ధర్నెబోయిన రాజు (42) గ్రామంలో కూలీ పని చేసుకుంటూ జీవిస్తున్నాడు. అతనికి భార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఒక కుమార్తె వివాహం కాగా, మరో కుమార్తె ఇంటర్ చదువుతుంది. ఇదిలా ఉంటే రాజుకు మానసిక స్థితిగా సరిగా ఉండకపోవడంతో పాటు మద్యానికి బానిసైయ్యాడు. వైద్యులకు సంప్రదించినా రాజు మందులు వేసుకునేందుకు నిరాకరించేవాడు. ద్రావకరూపంలోనైనా ఇవ్వాలని వైద్యుల సూచించారు. ఈ విషయాన్ని రాజు స్నేహితులైన పులగం ధన శేఖర్‌రెడ్డి, నూక గణేష్‌లకు అతని భార్య రమణ తెలియజేసింది. ఎలాగైనా మందులు వేయాలని కోరింది. ఇదిలా ఉంటే రమణ హైదరాబాద్‌లో ఉంటున్న పెద్ద కుమార్తె దగ్గరకు పదిరోజుల క్రితం వెళ్లింది. శుక్రవారం సాయంత్రం 6 గంటలకు రాజును ధన శేఖర్‌రెడ్డి, గణేష్ కలిసి ఇంటి నుంచి బయటకు తీసుకెళ్లారు. మద్యంలో మందులు కలిసి తాగించారు. దీంతో అతని ఆరోగ్యం క్షీణించడంతో అతడిని నల్లగొండలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతున్న రాజు శనివారం తెల్లవారుజామున రాజు మృతి చెందారు. ఇదిలా ఉంటే మృతుని తండ్రి చంద్రయ్య తన కోడలికి ధన శేఖర్‌రెడ్డికి వివాహేతర సంబంధం ఉందని, కుమారుడు రాజు మృతికి కోడలు రమణ, పులగం ధనశేఖర్‌రెడ్డి, నూక గణేష్‌లే కారణమని ఆరోపించారు. వివాహేతర సంబంధానికి అడ్డు వస్తున్నాడన్న నెపంతో ధన శేఖర్‌రెడ్డి, నూక గణేష్‌తో కలిసి రాజును చంపారని అనుమానం ఉందని, వారిపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశాడు. మృతుని తండ్రి ఫిర్యాదు మేరకు ఎస్ఐ ఐలయ్య కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.


రాజు (ఫైల్ ఫొటో)



విస్తరణ పనులను పరిశీలిస్తున్న మునిసిపల్ చైర్మన్ భార్గవ్

రోడ్డు విస్తరణ పనుల పరిశీలన

మిర్యాలగూడటౌన్, ఫిబ్రవరి 10: కోదాడ-జడ్చర్ల రహదారి విస్తరణలో భాగంగా పట్టణంలో చేపట్టిన డ్రైన్ నిర్మాణ పనులను మునిసిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, కమిషనర్ పూర్ణచందర్ శనివారం పరిశీలించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ రోడ్డు విస్తరణ చేపట్టిన ఆర్అండ్‌బీ అధికారులు తమకు కనీస సమాచారం అందించలేదన్నారు. డ్రైన్ల తవ్వకాలతో పైప్‌లైన్లు ధ్వంసమవుతున్నాయని, పునరుద్ధరణకు అవకాశం లేకుండా నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. రోడ్డు విస్తరణ ఏ మేరకు చేపట్టారో తమకు సమాచారం అందించలేదన్నారు. సాగర్‌రోడ్ విస్తరణకు సంబంధించి పూర్తి వివరాలను పట్టణ ప్రజలకు తెలియజేయాలని చైర్మన్ భార్గవ్ కోరారు. సంబంధిత అధికారులు స్పందించని కారణంగా సోమవారం కలెక్టర్‌ను కలవనున్నట్లు తెలిపారు. వారి వెంట అధికారులు సాయిలక్ష్మి, హసీంబాబా, గోవిందరెడ్డి, సత్యం, భాస్కర్ తదితరులు ఉన్నారు.

ప్రజల ప్రయోజనాలు కేంద్రానికి తాకట్టు

● *బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రవీంద్రకుమార్*



సమావేశంలో మాట్లాడుతున్న రవీంద్రకుమార్

దేవరకొండ, ఫిబ్రవరి 10: ప్రజల ప్రయోజనాలను ప్రభుత్వం తాకట్టు పెడుతోందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్రకుమార్ ఆరోపించారు. దేవరకొండలో శనివారం దేవరకొండ నియోజకవర్గంలో నిర్వహించిన బీఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పదేళ్లుగా ప్రాజెక్టులను కాపాడుకుంటూ వచ్చారని, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ రెండు నెలలు గడవకముందే ప్రాజెక్టులను కేంద్రానికి అప్పగించిందని అన్నారు. నల్లగొండలో ఈ నెల 13న జరగనున్న బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సభకు దేవరకొండ నియోజకవర్గం నుంచి 10వేల మందిని తరలిస్తున్నట్లు తెలిపారు. కృష్ణా జలాల పంపిణీని కేఆర్ఎంబీకి కాంగ్రెస్ ప్రభుత్వం అప్పగించడం వల్ల ఎడమ కాల్వ రైతాంగం ఇబ్బందులు పడే పరిస్థితి నెలకొందన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి భూపతి రెడ్డి, నాయకులు వడ్త్య రమేష్‌నాయక్, కేతావత్ బీల్యానాయక్, హనుమంతు వెంకటేష్‌గౌడ్, బాలయ్య, నాగార్జునరెడ్డి, మారేపాకల సురేష్‌గౌడ్, రాజినేని వెంకటేశ్వరరావు, మునగాల అంజిరెడ్డి, వేములరాజు, కృష్ణ పాల్గొన్నారు.

● **త్రిపురారం:** నల్లగొండలో ఈ నెల 13న బీఆర్ఎస్ చేపట్టిన బహిరంగ సభను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యేలు నోముల భగత్, జాజుల సురేందర్ పిలుపునిచ్చారు. త్రిపురారం మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన ముఖ్యనాయకుల సమావేశంలో వారు మాట్లాడారు. కార్యక్రమంలో ట్రైకార్ మాజీ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు బహునూతల నరేందర్, నాయకులు మాద ధనలక్ష్మి, జానయ్య, వెంకటాచారి, దస్తగిరి, సైదులు, శ్రీనివాస్‌రెడ్డి, యాదయ్య, మట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

కేంద్రంలో మళ్లీ బీజేపీదే అధికారం

● *బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి*



సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు వర్షిత్‌రెడ్డి

దేవరకొండ, ఫిబ్రవరి 10: కేంద్రంలో బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తుందని, నరేంద్రమోదీ మూడోసారి ప్రధానమంత్రి కావడం ఖాయమని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి అన్నారు. దేవరకొండ పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో శనివారం అసెంబ్లీ కన్వీనర్ ఏటి కృష్ణ అధ్యక్షతన నిర్వహించిన పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో నల్లగొండ స్థానాన్ని బీజేపీ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ మేరకు బీజేపీ నాయకులు, కార్యకర్తలు కష్టపడి పనిచేయాలన్నారు. కేంద్రప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించాలని కోరారు. సమావేశంలో బీజేపీ రాష్ట్రకార్యవర్గ సభ్యుడు కేతావత్ లాలునాయక్, నాయకులు కర్నాటి సురేష్, చనమోని రాములు, నర్సింహ, వెంకటేష్‌యాదవ్, సైదులుగౌడ్, భాస్కర్, సుధాకర్, వెంకటేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

● **కేతేపల్లి:** కేంద్రంలో బీజేపీ హ్యాట్రిక్ విజయాన్ని సాధించడం ఖాయమని ఆ పార్టీ ఎస్సీమోర్చా జిల్లా అధ్యక్షుడు గోలి ప్రభాకర్ అన్నారు. బీజేపీ ఆధ్వర్యంలో పల్లెకు పోదాం బస్తీకి పోదాం అనే కార్యక్రమంలో భాగంగా శనివారం కేతేపల్లి మండల పరిధిలోని చెరుకుపల్లి గ్రామంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్రమోదీ ప్రభుత్వం పదేళ్ల నుంచి చేసిన అభివృద్ధి ప్రజలను ఆకర్షించిందని అన్నారు. రోడ్లు, హైవే విస్తరణ, గ్రామీణ రోడ్ల అభివృద్ధి, గ్రామాల్లో మురికి కాల్వల నిర్మాణం, రైతు వేదికలు, వైకుంఠధామాలు కేంద్ర నిధులతో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలకు మౌలిక వసతులు కల్పనకు కృషి చేసిందన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని బీజేపీ బూత్ కమిటీ సమావేశం నిర్వహించి, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. సమావేశంలో నాయకులు శంకర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జాతీయ రహదారుల భద్రత కౌన్సిల్ సభ్యుడిగా శ్రీనివాసరావు



శ్రీనివాసరావు

మిర్యాలగూడ టౌన్, ఫిబ్రవరి 10: జాతీయ రహదారుల భద్రత కౌన్సిల్ సభ్యునిగా పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది గూడూరు శ్రీనివాసరావు నియమితులయ్యారు. హైవే అథారిటీ ఈఈ, ఆర్వో సుబోధ్‌కుమార్ శ్రీనివాసరావును నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. జాతీయ రవాణా, భూ సేకరణ, ప్రమాదాలు తదితర అంశాలపై ప్రభుత్వం తరపున వాదనలు వినిపించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా నియమించిన 12 మందిని సభ్యుల్లో శ్రీనివాసరావు ఒకరు. శ్రీనివాసరావు నియామకంపై బార్ అసోసియేషన్ సభ్యులతో పాటు పట్టణ ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు.

సెలవుదినంగా ప్రకటించడం హర్షనీయం

మిర్యాలగూడ అర్బన్, ఫిబ్రవరి 10: సంత్ సేవాలాల్ జయంతి రోజున ఈ నెల 15వ తేదీన సెలవు దినంగా ప్రకటిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంపై లంబాడా హక్కుల పోరాట సమితి, ఆలిండియా బంజారా సేవాసంఘం సమష్టిగా హర్షం వ్యక్తం చేశాయి. ఈ సందర్భంగా ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు ధనావత్ సిద్ధూ నాయక్ మాట్లాడుతూ హైదరాబాద్‌లో సేవాలాల్ విగ్రహం ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఐబీఎస్ఎస్ నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు నాగరాజునాయక్, లావూరి రవీందర్‌నాయక్, నాగునాయక్, సీతారాంనాయక్, మాన్యానాయక్, అశోక్ నాయక్, కోటేష్, సైదా, బాలు, భాస్కర్, రమేష్, చందు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం : జడ్పీటీసీ

నిడమనూరు, ఫిబ్రవరి 10: గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని జడ్పీటీసీ నందికొండ రామేశ్వరిమట్టారెడ్డి అన్నారు. మండలంలోని వెనిగండ్ల గ్రామంలో రూ. 5లక్షల ఈజీఎస్ నిధులతో నిర్మించనున్న సీసీరోడ్డు పనులను శనివారం ఆమె ప్రారంభించి మాట్లాడారు. రహదారుల ఏర్పాటుతో గ్రామాల్లో రవాణా సౌకర్యం మెరుగుపడుతుందన్నారు. కార్యక్రమంలో గ్రామ ప్రత్యేకాధికారి సునీత, కార్యదర్శి సత్యనారాయణ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంకతి సత్యం, కొండా శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

ప్రజాపాలన దరఖాస్తుల పరిశీలన

చింతపల్లి, ఫిబ్రవరి 10: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను అధికారులు శనివారం పరిశీలించారు. చింతపల్లి తహసీల్దార్ కార్యాలయంలో చింతపల్లి, కుర్మేడు, గొడుకొండ్ల గ్రామాలకు చెందిన దరఖాస్తులను పరిశీలించారు. తప్పులను సరిదిద్దడానికి క్షేత్రస్థాయి సిబ్బంది సహాయం కూడా తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తుల్లో గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి వివరాలను సరిచేస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి కృష్ణవేణి, తహసీల్దార్ ఎండి.శంషుద్దీన్, ఎంపీడీవో ఎల్.రాజు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

వీరు అటు.. వారు ఇటు...

● *సాగర్ కమలా నెహ్రూ ఏరియా ఆసుపత్రికి 18 మంది సిబ్బంది*

నాగార్జునసాగర్, ఫిబ్రవరి 10: నాగార్జునసాగర్‌లో 100 పడకల కమలానెహ్రూ ఏరియా ఆస్పత్రిలో మొత్తం 149 మంది సిబ్బంది ఉన్నారు. ఆసుపత్రిలో మొత్తం 149 మంది సిబ్బంది ఉండగా అందులో గతంలో ఇక్కడ పనిచేసే 4 వైద్యులు, 8 మంది నర్సింగ్ సిబ్బంది, 6 మంది నాలుగో తరగతి సిబ్బంది కలిపి మొత్తం 18 మంది వివిధ ప్రాంతాలకు డిప్యుటేషన్‌పై వెళ్లారు. అంతేకాకుండా ఆరుగురు వైద్యులు, ఇద్దరు నర్సులు, నలుగురు నాలుగో తరగతి సిబ్బంది మొత్తం కలిసి 12 మంది వివిధ ప్రాంతాల నుంచి సాగర్ ఆసుపత్రికి వచ్చారు. ప్రస్తుతం ప్రభుత్వం వైద్యఆరోగ్యశాఖలో డిప్యుటేషన్లు రద్దు చేయడంతో సాగర్ ఆసుపత్రిని నుంచి 12మంది సిబ్బంది వారి వారి పూర్వస్థానాలకు వెళ్లిపోగా, వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్న 18 మంది సిబ్బంది సాగర్ ఆసుపత్రికి వచ్చారు.

● **మర్రిగూడ:** మర్రిగూడలోని 30పడకల ఆసుపత్రిలో 9మంది డాక్టర్లను నియమించినట్లు ఆసుపత్రి ఇన్‌చార్జి శంకర్‌నాయక్ శనివారం తెలిపారు. ప్రభుత్వం డిప్యుటేషన్‌లో ఉన్న డాక్టర్లను రద్దు చేయడంతో వారు సొంత స్థలాలకు వెళ్లిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో కలెక్టర్ 9మంది డాక్టర్లను నియమించినట్లు ఆయన తెలిపారు.

జగదీష్‌రెడ్డి అహంకారం తగ్గించుకోవాలి

నకిరేకల్, ఫిబ్రవరి 10: మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి అహంకారం తగ్గించుకోవాలని శాసనసభలో ఎమ్మెల్యే వేముల వీరేశంపై వ్యంగ్యంగా మాట్లాడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర నాయకుడు కొమ్మనబోయిన సైదులుయాదవ్ అన్నారు. నకిరేకల్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. శాసనసభలో దళిత ఎమ్మెల్యే వీరేశం మాట్లాడుతున్నప్పుడు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అవమానించే విధంగా ప్రవర్తించడం సరైందికాదన్నారు. నల్లగొండలో 13వ తేదీన బీఆర్ఎస్ సభ ఎందుకు పెడుతున్నారో జిల్లా ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు.

పొదుపు సంఘాలపై సమగ్ర సర్వే

ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి



సమావేశంలో మాట్లాడుతున్న పాలడుగు ప్రభావతి

నల్లగొండరూరల్, ఫిబ్రవరి 10: జిల్లావ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఐద్వా ఆధ్వర్యంలో పొదుపు సంఘాల మహిళలపై సమగ్ర సర్వే నిర్వహిస్తామని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి అన్నారు. నల్లగొండ పట్టణంలోని దొడ్డి కొమరయ్య భవనంలో శనివారం జరిగిన మహిళా సంఘం జిల్లా కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడారు. పొదుపు సంఘాల మహిళలను డిపాజిట్లు చేయాలని, ఒత్తిడి ఎందుకు చేస్తున్నారని, మహిళలకు పావలా వడ్డీ రుణాలు ఎందుకు ఇవ్వడం లేదని ఆమె ప్రశ్నించారు. పొదుపు సంఘాల మహిళలు పైసా, పైసా కూడబెట్టి అభివృద్ధి చెందాలని ప్రయతిస్తుంటే బ్యాంకుల్లో బలవంతంగా డిపాజిట్లు చేయించడం ఏమిటని, తీసుకున్న డిపాజిట్లు వెంటనే తిరిగి ఇచ్చేయాలని డిమాండ్ చేశారు. మహిళలకు పావలా వడ్డీ రుణాలు ఇవ్వకపోగా అధిక వడ్డీ వసూలు చేస్తున్నారని ఆమె ఆరోపించారు. పొదుపు సంఘ మహిళల సమస్యలు పట్టించుకోవడం లేదని అన్నారు. ప్రతి మహిళకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని అన్నారు. జిల్లాలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు నెలకొల్పారని మంచినీరైనా దొరకడం లేదు కానీ, బ్రాందీ, విస్కీలు దొరుకుతున్నాయని ఎద్దేవా చేశారు. జిల్లావ్యాప్తంగా ప్రజలను చైతన్యపరిచి బెల్ట్ షాపులు రద్దయ్యేవరకు పోరాడతామన్నారు. చెనబోయిన నాగమణి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు జిట్టా సరోజ, జిల్లా ఆఫీస్ బేరర్స్ తుమ్మల పద్మ, భూతం అరుణ కుమారి, పాదూరి గోవర్ధన, జిల్లా కమిటీ సభ్యులు చనగాని సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

14న శ్రీలక్ష్మీహయగ్రీవ సమేత సరస్వతీ హోమం



సరస్వతీ హోమం పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మాతాశ్రీ

నల్లగొండ కల్చరల్, ఫిబ్రవరి 10: జిల్లా కేంద్రంలోని శివాజీనగర్ టీటీడీ కల్యాణ మండపంలో ఈ నెల 14వ తేదీన శ్రీలక్ష్మీహయగ్రీవ సమేత సరస్వతీ హోమం నిర్వహిస్తున్నట్లు లక్ష్మీనారాయణ సేవా సమితి ధార్మిక, ఆధ్యాత్మిక సామాజిక సేవా సంస్థ నిర్వాహకురాలు మాతాశ్రీ దివ్యశ్రీ తెలిపారు. శుక్రవారం పట్టణంలో జరిగిన సేవా సమితి సమావేశంలో ఆమె మాట్లాడారు. హోమం సందర్భంగా చిన్నారులకు సామూహికంగా అక్షరాభ్యాసం, చిన్నారులకు ఆశీర్వచనాలు వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పట్టణ ప్రజలు అధిక సంఖ్య పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు. అనంతరం హోమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు కోనం శారద, జగిని పావని, తీగల సరస్వతి, సరిత, దర్గా, తీగల నాగయ్య, శ్రీనివాస్, కోనం శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

కృత్రిమ కొరత సృష్టిస్తే కఠినచర్యలు

శాలిగౌరారం, ఫిబ్రవరి 10: ఎరువుల, విత్తనాల కొరత సృష్టించినా, అధిక ధరలకు విక్రయించే వారిపై కఠినచర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పాల్వాయి శ్రవణ్ కుమార్ హెచ్చరించారు. శాలిగౌరారంలోని పలు ఎరువుల షాపులను శనివారం ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ షాపు యజమానులు ఎరువులను ఈ-పాస్ మిషన్‌తోనే అమ్మకాలు చేపట్టాలన్నారు. నిబంధనలు పాటించి నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు విక్రయించాలన్నారు. ఆయన వెంట ఏవోలు సౌమ్య, శృతి, ఏఈవోలు శ్రవణ్‌కుమార్, నవీన్‌కుమార్ పాల్గొన్నారు.

కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా తేల్చాలి

దామరచర్ల, ఫిబ్రవరి 10: కృష్ణానదిలో తెలంగాణ వాటా తేల్చాలని, అలా కాకుండా కేంద్రప్రభుత్వం కృష్ణానది ప్రాజెక్టులను తమ ఆధీనంలోకి తీసుకోవడాన్ని ఉపసంహరించుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు. మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ విభజన హామీలను పరిష్కరించకుండా, కృష్ణానదిలో తెలంగాణ వాటా తేల్చకుండా రాష్ట్రాల హక్కులను హరిస్తున్న కేంద్రప్రభుత్వం వైఖరిపై పోరాడాలన్నారు. బీఆర్ఎస్, బీజేపీ మెతక వైఖరిని అవలంబించి రాష్ట్రంలో అధికారం కోల్పోయిన తర్వాత నల్లగొండలో బహిరంగ సభ పెట్టడం ప్రజలను తప్పుదారి పట్టించడమేనన్నారు. జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయని కేసీఆర్‌కు నల్లగొండలో బహిరంగ సభ పెట్టే హక్కు లేదన్నారు. సాగర్ ఎడమకాల్వకు నీటిని విడుదల చేసి ఎండుతున్న పంటలను కాపాడాలని ఆయన కోరారు. సమావేశంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శులు ధీరావత్ లింగానాయక్, జిల్లా యాదగిరి, నాయకులు శాంత, కోటయ్య, దుర్గమ్మ, షమీమ్, వెంకన్న, పుట్టల రాములు తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో ఒడిశాలో వట్టిమర్తి వాసి మృతి

చిట్యాలరూరల్, ఫిబ్రవరి 10: చిట్యాల మండలం వట్టిమర్తికి చెందిన లారీ డ్రైవర్ బెల్లపు వెంకన్న (54) గుండెపోటుతో మృతి చెందాడు. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం..... వట్టిమర్తికి చెందిన వెంకన్న చిట్యాల శివారులోని ఐడియల్ ఎక్స్‌ప్లోజివ్స్ కంపెనీలో లారీ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. విధుల్లో భాగంగా మూడు రోజుల క్రితం యాదాద్రి - భువనగిరి జిల్లా రామన్నపేట మండలం కొమ్మాయిగూడెంకు చెందిన క్లీనర్‌తో కలిసి ఒడిశా రాష్ట్రానికి వెళ్లాడు. ఇక్కడి నుంచి తీసుకెళ్లిన లోడును దిగుమతి చేశారు. మరో చోట ఎగుమతి చేసుకునేందుకు ఈ నెల 9వ తేదీ సాయంత్రం వాహనంలో వెళ్తుండగా గుండెపోటు రావడంతో వాహనాన్ని పక్కకు నిలిపాడు. గుండెపోటుకు గురికావడంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందాడు. వెంకన్న మృతదేహాన్ని ఒడిశా నుంచి స్వస్థలానికి తీసుకురానున్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు. ఈ నెల 11వ తేదీన స్వగ్రామానికి చేరుకున్న తర్వాత అంత్యక్రియలు నిర్వహించనున్నారు. మృతుడు వెంకన్నకు భార్య, ముగ్గురు కుమారులు ఉన్నారు. అందరితో కలివిడిగా ఉండే వెంకన్న మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

కల్యాణ్‌నాయక్ అరెస్ట్‌పై నిరసన

దేవరకొండ, ఫిబ్రవరి 10: గిరిజనమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జర్పుల కల్యాణ్‌నాయక్‌ను హైదరాబాద్‌లో అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని బీజేపీ నాయకులు తీవ్రంగా ఖండించారు. దేవరకొండలో బీజేపీ ఆధ్వర్యంలో శనివారం సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి చనమోని రాములు, మల్లేష్‌నాయక్ మాట్లాడుతూ బంజారా ఆరాధ్యదైవమైన సంత్ సేవాలాల్ జయంతి రోజున ప్రభుత్వ సెలవుదినంగా ప్రకటించాలని, సేవాలాల్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని రేవంత్‌రెడ్డికి వినతిపత్రం అందించేందుకు వెళ్తున్న కల్యాణ్‌నాయక్, గిరిజన మోర్చా నాయకులను అక్రమంగా అరెస్ట్ చేశారని అన్నారు.

వ్యసనాల కోసమే దొంగతనాలు

● *మేకల దొంగల ముఠా అరెస్టు* ● *8 మేకలు, ఒక కారు, మూడు సెల్‌ఫోన్లు స్వాధీనం*



దొంగల వివరాలను వెల్లడిస్తున్న సీఐ నవీన్‌కుమార్, ఎస్ఐ రంగారెడ్డి

మర్రిగూడ, ఫిబ్రవరి 10: వ్యసనాలకు లోనై డబ్బుల కోసం నలుగురు ముఠాగా ఏర్పడి దొంగతనాలకు పాల్పడుతున్నారు. మేకలను చోరీ చేస్తున్న నలుగురిని పోలీసులు పట్టుకుని అరెస్టు చేసినట్లు మర్రిగూడ సీఐ నవీన్‌కుమార్, ఎస్ఐ రంగారెడ్డి తెలిపారు. శనివారం పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు వివరాలు వెల్లడించారు. హాలియా మండలానికి చెందిన సంపంగి వెంకటేష్, నిడమనూర్ మండలానికి చెందిన దాసర్ల వినోద్, నల్లగొండ మండలం నర్సింగ్‌భట్ల గ్రామానికి చెందిన కనుకల బాలరాజు, కనగల్ మండలానికి చెందిన కుతాటి క్రాంతి నలుగురు బంధువులు. మర్రిగూడ మండలం శివన్నగూడ గ్రామానికి చెందిన ఇరుగదిండ్ల సత్తయ్య, పల్లె ఆంజనేయులుకు సంబంధించిన ఐదు మేకలను ఇంటి ముందు కట్టివేశారు. వాటిని ఈ ముఠా బుధవారం రాత్రి దొంగిలించి కారులో తీసుకెళ్లినట్లు తెలిపారు. గురువారం ఉదయం బాధితుల ఫిర్యాదు మేరకు శివన్నగూడెంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను పరిశీలించారు. కారులో 5మేకలను తీసుకెళ్తున్నట్లు గుర్తించారు. కారు నెంబర్‌ను బట్టి వివరాలను తెలుసుకోగా రామంతపూర్‌లోని నరేష్ వద్ద కారు అద్దెకు కారు తీసుకున్నట్లు తెలిపారు. కారు ఓనర్ తెలిపిన సమాచారం ప్రకారం వారిని పట్టుకున్నట్లు తెలిపా రు. కష్టపడకుండా ధనవంతులు కావాలనే ఆశతో దొంగతనం చేస్తూ వ్యసనాలకు లోనైనట్లు వారు తెలిపారు. గతంలో కూడా నాంపల్లి, సంస్థాన్‌నారాయణపురం, మునుగోడు, దేవరకొండలతో పాటు మర్రిగూడ మండలంలో చేసిన ఎనిమిది కేసుల్లో ఈ నలుగురు నిందితులు గా ఉన్నట్లు వారు తెలిపారు. శనివారం ఈ నలుగురిని అరెస్టు చేసి దేవరకొండ కోర్టులో హాజరుపరిచినట్లు సీఐ నవీన్‌కుమార్, ఎస్ఐ రంగారెడ్డి తెలిపారు.

మాజీ మావోయిస్టు రామలింగారెడ్డి మృతి

● *15 ఏళ్ల ఉద్యమ ప్రస్థానం* ● *వృద్ధాప్యంతో స్వగృహంలో కన్నుమూత*



రామలింగారెడ్డి

మిర్యాలగూడ అర్బన్, ఫిబ్రవరి 10: నల్లగొండ జిల్లా మాడ్గులపల్లి మండలం పాములపాడు గ్రామానికి చెందిన మాజీ మావోయిస్టు సబ్బు రామలింగారెడ్డి(81) శనివారం మృతి చెందారు. వరంగల్ ఏరియాలో సుమారు 15 ఏళ్ల పాటు పీపుల్స్‌వార్ ఉద్యమంలో పనిచేసిన సబ్బు రామలింగారెడ్డి (81) వృద్ధాప్యంతో మృతిచెందారు. స్థానికులు, కుటుంబసభ్యులు తెలిపిన వివరాల మేరకు ఆయన ఉద్యమ నేపథ్యం ఇలా... ప్రస్తుత మాడ్గులపల్లి మండలం పాములపాడు గ్రామానికి చెందిన రామలింగారెడ్డి సీపీఐ (ఎంఎల్) భావాజలం కలిగి ఉండి ఉద్యమానికి ఆకర్షితులయ్యారు. అప్పటికే దళంలో పనిచేస్తున్న స్వగ్రామానికి చెందిన శర్మ, తుంగతుర్తికి చెందిన రవీందర్‌రెడ్డితో ఏర్పడిన పరిచయం దళంలో చేరేందుకు కారణమైంది. దీంతో తన 19ఏళ్ల వయసులోనే (1968లో) ఖమ్మం పీపుల్స్‌వార్ దళంలో చేరాడు. పీపుల్స్‌వార్ దళకమాండర్ కొండపల్లి సీతారామయ్యతో కలిసి 10వరకు రామలింగారెడ్డి ఖమ్మం-వరంగల్ ఏరియా డివిజన్ కమిటీలో క్రియాశీలక పాత్ర పోషించారు. ఆ తర్వాత జరిగిన పోలీస్ ఎదురు కాల్పుల్లో తన సహచర మిత్రులైన శర్మ, రవీందర్‌రెడ్డి మృతి చెందడంతో ఉద్యమానికి దూరమవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. ఆ తర్వాత 1984లో అజ్ఞాతం నుంచి బయటకు వచ్చి పోలీసులకు లొంగిపోయి స్వగ్రామమైన పాములపాడుకు చేరుకున్నారు. అనంతరం కుటుంబసభ్యులు తమ సమీప బంధువుల కుమార్తె అయిన భారతితో వివాహం జరిపించారు. ఆయన ఇద్దరు కుమార్తెలు జాన్సీ, మాధురి ఉన్నారు. పెద్దకుమార్తె జాన్సీ వరంగల్‌లో ఉంటుండగా, చిన్నకుమార్తె మా ధురి అమెరికాలో స్థిరపడింది. 2021లో అమెరికాలోని చిన్న కుమార్తె వద్దకు వెళ్లిన రామలింగారెడ్డి దంపతులు గత ఏడాది డిసెంబరు నెలలో మిర్యాలగూడ పట్టణానికి చేరుకున్నారు. మిర్యాలగూడ పట్టణంలోని సంతోష్‌నగర్‌లో నివాసం ఏర్పాటు చేసుకుని జీవిస్తున్నారు. వయసు పైబడి వృద్ధాప్యంతో బాధపడుతున్న రామలింగారెడ్డి శనివారం తుదిశ్వాస విడిచారు. మిర్యాలగూడ మండలంలోని గూడూరు గ్రామంలోని తన వ్యవసాయ క్షేత్రంలో సోమవారం అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు. రామలింగారెడ్డి మృతిపై పలువురు నాయకులు, గ్రామస్థులు సంతాపం వ్యక్తం చేసి జోహార్లు అర్పించారు.

మూడు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

దేవరకొండ, ఫిబ్రవరి 10: మైనంపల్లి వాగు నుంచి దేవరకొండకు ఇసుకను అక్రమంగా తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను శనివారం పట్టుకొని సీజ్ చేసినట్లు దేవరకొండ సీఐ నర్సింహులు తెలిపారు. శనివారం వాగుల నుంచి ఇసుక రవాణా అవుతుందన్న సమాచారం మేరకు తనిఖీలు నిర్వహించి మూడు ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని సీజ్ చేసి డ్రైవర్లపై కేసు నమోదు చేసినట్లు సీఐ పేర్కొన్నారు.

సంక్షిప్త సమాచారం...

మిర్యాలగూడ టౌన్: పదోన్నతుల్లో ఎస్టీ ఉద్యోగులకు న్యాయం చేయాలని బంజారా మహిళా సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ ఆనంద్ కోరారు. ఎస్టీ కమిషన్ జాతీయ వైస్‌చైర్మన్ అనంతనాయక్‌కు శనివారం వినతిపత్రం అందజేశారు. ఎస్టీ రిజర్వేషన్లను సక్రమంగా అమలు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు.

చింతపల్లి: గ్రామీణ ప్రాంతాల్లో పీఆర్ఆర్ ఫౌండేషన్ అందిస్తున్న సేవలు అభినందనీయమని మంత్రి సీతక్క అన్నారు. పీఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహిస్తున్న స్టడీ మెటీరియల్‌ను మంత్రి ఆవిష్కరించి మాట్లాడారు. పేద విద్యార్థుల కోసం పీఆర్ఆర్ ఫౌండేషన్ ఉచితంగా స్టడీ మెటీరియల్ అందించడం హర్షనీయమన్నారు.

రామగిరి: కేంద్రప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా, కార్మిక సంఘాలు చేపట్టిన ఫిబ్రవరి 16న సమ్మెలో మునిసిపల్ కార్మికులు పాల్గొంటారని నల్లగొండ మునిసిపల్ అసిస్టెంట్ కమిషనర్‌కు మునిసిపల్ కార్మిక సంఘాల జేఏసీ నాయకులు సమ్మె నోటీసు అందజేశారు. కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ విధానాన్ని రద్దుచేసి మునిసిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు.

దేవరకొండ: పీఆర్‌టీయూ ఆవిర్భావ దినోత్సవాన్ని దేవరకొండ రిటైర్డ్ ఉద్యోగ సంఘ భవనంలో శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ దేవరకొండ మండల అధ్యక్ష, కార్యదర్శులు కిరణ్, నక్క వెంకటేష్ తెలిపారు. అనంతరం 25మంది రిటైర్డ్ ఉద్యోగులను సన్మానించినట్లు వారు పేర్కొన్నారు.

శాలిగౌరారం: ప్రధాని మోదీ పదేళ్ల కాలంలో కాంగ్రెస్‌ను విమర్శించడం తప్ప దేశానికి చేసిందేమీ లేదని శూన్యమని, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. వందేళ్ల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ దేశంలో పేద, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎంతో కృషి చేసిందని, దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిందని ఆయన పేర్కొన్నారు.

నల్లగొండ కల్చరల్: పెండింగ్ డీఏలను వెంటనే మంజూరు చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు గజవెల్లి సత్యం, యాద వాసుదేవ్ డిమాండ్ చేశారు. పెన్షనర్లు అనేక సమస్యల ఎదుర్కొంటున్నారని, గత ప్రభుత్వానికి విన్నవించినా పరిష్కారం కాలేదన్నారు. నగదు రహిత వైద్యం అందించాలని కోరారు.

నల్లగొండరూరల్: కేంద్రప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని తెలంగాణ రాష్ట్ర రైతుసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే యాదగిరిరావు పిలుపునిచ్చారు. కేంద్రం అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా 16న నిర్వహించే సమ్మెను జయప్రదం చేయాలన్నారు.

చింతపల్లి: దక్షిణ భారతదేశ స్థాయిలో జరిగిన వైజ్ఞానిక ప్రదర్శనలో జాతీయస్థాయికి ఎంపికైన విద్యార్థి అజయ్‌ను సన్మానించారు. మండలంలోని వీటీ నగర్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి అజయ్ దేశస్థాయిలో జరిగిన వైజ్ఞానిక ప్రదర్శనలో రాష్ట్రస్థాయిలో తృతీయ బహుమతి అందుకున్నారు.